జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :51 పేజీలు 8 వెల : 5 | శనివారం 01 నవంబర్ 2025

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను

జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ | UM TV


Contact : 94401 40418, 63038 17489



## ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

మంత్రి సత్యకుమార్‌తో చర్చలు సఫలం
తక్షణం 250 కోట్లు విడుదలకు అంగీకారం

2లో..



# నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా అమరావతి

- సకాలంలో నిర్మాణాలు పూర్తి కావాల్సిందే
- నిర్మాణ పనుల్లో నాణ్యతతో పాటు, వేగం పెంచాలి
- రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు వెంటనే న్యాయం
- సిఆర్‌డిఎపై సమీక్షలో సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి: రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని, నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని సీఎం చంద్రబాబు అన్నారు. ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయంలో సీఆర్డీఏపై సీఎం సమీక్ష నిర్వహించారు. నిర్దిష్ట సమయంలోగా భవనాల పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో వేగంతోపాటు నాణ్యతా ప్రమాణాలు పక్కాగా పాటించాలన్నారు. పనుల పురోగతిపై 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తానన్నారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై రైతులకు ఇబ్బందులు రాకూడదని తెలిపారు. ఇంకా 2,471 మంది రైతులకు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని అధికారులు తెలిపారు. సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల వల్ల రిజిస్ట్రేషన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకూ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. రాజధానిలో గార్డెనింగ్, బ్యూటిఫికేషన్‌లో రాజీ పడొద్దన్నారు. ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని సూచించారు. అమరావతికి వరల్డ్‌క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరైజ్ బిల్డింగులు ఉండాలని, ఆ దిశగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కొన్ని సంస్థలు.. వర్క్ ఫోర్స్.. మెషినరీ.. పూర్తి స్థాయిలో కేటాయించలేదన్నారు.. ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగు పరుచుకోవలని సూచించారు.. ఇక, రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.. త్వరలో రాజధాని రైతులతో సమావేశం అవ్వనున్నట్టు వెల్లడించారు.. రాజధాని రైతులతో త్వరలో సమావేశం అవుతా.. రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

కాగా, గతంలో అమరావతిలోని సీఆర్డీయే కార్యాలయాన్ని ప్రారంభించిన సమయంలో రైతులతో సమావేశమైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతులు భూములిచ్చి రాజధాని నిర్మాణానికి సహకరించారని గుర్తు చేసిన విషయం విదితమే.. ఇక, రాజధాని రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపు.. వాటి రిజిస్ట్రేషన్ విషయంలో.. కొందరు పనిగట్టుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. సోషల్ మీడియాలో ప్రభుత్వంపై ఇష్టమైన రీతిలో పోస్టులు పెడుతున్నారని..

ఈ మధ్యే మంత్రి నారాయణ మండిపడ్డారు.. రైతులకు న్యాయం చేస్తామని.. వీలైనంత త్వరలో వారికి రిటర్నబుల్ ప్లాట్లు ఇస్తాం మని మంత్రి నారాయణ స్పష్టం చేసిన విషయం విదితమే..

> ఇక, రిటర్నబుల్ ప్లాట్ల విషయంలో రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు.. త్వరలో రాజధాని రైతులతో సమావేశం అవ్వనున్నట్టు వెల్లడించారు.. రాజధాని రైతులతో త్వరలో సమావేశం అవుతా.. రైతులను ఇబ్బంది పెట్టవద్దని స్పష్టం చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..



# తుఫాన్ బాధితులందరికీ తక్షణ సాయం

కాకినాడ జిల్లా కలెక్టర్, అధికారుకు పవన్ ఆదేశం

అమరావతి: మొంథా తుఫానుతో నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. కాకినాడ జిల్లా కలెక్టర్, వివిధ శాఖల అధికారులతో ఏపీ సచివాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పవన్ కల్యాణ్ శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు డిప్యూటీ సీఎం. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలని పకడ్బందీగా రూపొందించాలని మార్గనిర్దేశర చేశారు.

అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో వరద ప్రభావిత పరిస్థితిపై ఆరా తీశారు పవన్ కల్యాణ్. కాకినాడ జిల్లా తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రచించాలని సూచించారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలని ఆదేశించారు. ఏలేరు కాలువ గట్టు పటిష్టతకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలని పవన్ కల్యాణ్ సూచించారు.



# తిరుమలలో మరోమారు చిరుత కలకలం

అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారుల హెచ్చరిక

తిరుమల: తిరుమలలో మరోమారు చిరుత కలకలం రేపింది. దీంతో అప్రమత్తంగా ఉండాలని టిటిడి అధికారుల హెచ్చరిక చేశారు. తిరుమల శ్రీవారి మెట్టు మార్గంలో చిరుతపులి సంచారం కలకలం రేపింది. శ్రీనివాసమంగాపురం నుంచి తిరుమలకు వెళ్లే మార్గంలో ఇది కనిపించింది. 150వ మెట్టు వద్ద రోడ్డు దాటుతున్న చిరుతను చూసి భక్తులు కేకలు వేశారు. సులభ్ కార్మికుల సమాచారంతో అటవీ శాఖ అధికారులు ఘటనాస్థలికి చేరుకున్నారు. చిరుత సంచారం ఉన్నట్లు నిర్ధారించారు. భద్రతా చర్యల్లో భాగంగా 800వ మెట్టు వద్ద, శ్రీవారి మెట్టు ప్రారంభ ప్రాంతంలో భక్తులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం భక్తులను 100-150 మందిని గుంపులుగా మాత్రమే అనుమతిస్తున్నారు. అటవీ అధికారులు చిరుతను గుర్తించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. భక్తులు జాగ్రత్తగా ఉండాలని.. సిబ్బందితో సమన్వయం చేసుకుని మెట్టు మార్గం ద్వారా తిరుమల చేరాలని సూచించారు. చిన్నపిల్లలను చేత పట్టుకొని వెళ్లాలన్నారు.



2లో..

# మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు

- ఏ శాఖ ఇచ్చినా సంతోషమే
- తనపై ఆరోపణలు ఏవీ రుఝువు కాలేదు
- కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు
- మీడియాతో మంత్రి అజారుద్దీన్

భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు.



2లో..

# చంద్రబాబును చూసి నేర్చుకో

- తుఫాన్ సమయంలో ఇలాగేన వ్యవహరించేది
- గతంలో ఇస్తామన్న సాయం ఎందుకు ఇవ్వలేదు
- మైనార్టీ ఓట్లకోసమే అజార్‌కు పదవి
- అజారుద్దీన్‌పై ఫిక్సింగ్ ఆరోపణలు నిజం కాదా
- బిజెఎల్‌పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి విమర్శలు



2లో..

# రెండేళ్లలోనే రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్

- నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి రాక
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు

యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు.



# మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం

- మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం
- అధికారుల్లో సమన్వయ లోపం
- వరంగల్ వరదల్లో స్పష్టంగా కనిపించింది
- ఇలాగే వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు
- పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు
- మృథి చెందిన వారికి 5లక్షల రిహారం
- ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు ఇసుకమేటలు
- తొలగించేందుకు ప్రణాళికలు
- కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష

> వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పకొచ్చారు.

**హనుమకొండ:** 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎకరా పంట నష్టానికి రూ.10వేలు చొప్పున, ఆవులు, గేదెలు మృత్యువాత పడితే రూ.50వేలు, మేకలు, గొర్రెలకు రూ.5వేలు చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వరంగల్ మిగతా 2లో



2లో..

# చరిత్ర సృష్టిద్దాం రండి

- పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు
- జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ

నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు.

ఉదయం

# మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు

హైదరాబాద్: మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లాడారు. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు.తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ శుక్రవారం
ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ



కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన మంత్రి
పదవికి, జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముడి పెట్టొద్దని పేర్కొన్నారు. రెండింటినీ వేర్వేరుగా చూడాలని కోరారు. తానేంటో ప్రజలందరికీ తెలుసని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని అజారుద్దీన్ స్పష్టం చేశారు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో స్థానం కల్పించింది.

# చంద్రబాబును చూసి నేర్చుకో



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రమంతా మొంథా తుఫాన్‌లో అల్లకల్లోలం అవుతోందని.. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ఏం చర్యలు చేపట్టారని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు. మొంథా తుఫాన్ చర్యలపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడిని చూసి రేవంత్‌రెడ్డి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. తెలంగాణలో ఏప్రిల్, మేలో కూడా అకాల వర్షాలు కురిశాయని.. ఆ సమయంలో పంట నష్టం జరిగితే సీఎం రేవంత్‌రెడ్డి రూ. 10 వేలు పరిహారం ఇస్తామని చెప్పారని.. ఇంకా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. కేవలం పేపర్ స్టేట్‌మెంట్ మాత్రమే ఇస్తున్నారని.. ఆచరణలోకి ఎందుకు తీసుకురావడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తుఫాను, వర్షం తదితర విపత్కర పరిస్థితులపై అధికారులతో లెక్కలు తెప్పించుకోవడం.. తర్వాత గాలికి వదిలేయడం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక.. ఎన్ని ఎకరాలకు పరిహారం ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలని, రైతులని ఆదుకోవాలనే ఆలోచన రేవంత్‌రెడ్డికి లేదని ÷ర్ అయ్యారు. తడిసిన ధాన్యంతో కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎంత దుర్మార్గమైన పాలన జరుగుతుందో ఇంత కంటే నిదర్శనం ఏం కావాలని ప్రశ్నించారు. మొసలి కన్నీళ్లు కార్చి.. గాలి మోటార్లలో సీఎం రేవంత్‌రెడ్డి తిరుగుతున్నారని ఆక్షేపించారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీ ఓట్ల కోసం సీఎం రేవంత్‌రెడ్డి ఆడుతున్న ఆటని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా మ్యాచ్ ఫిక్సింగ్‌కి పాల్పడ్డారనే ఆరోపణలు ఉన్నాయని.. ఆయనతో మంత్రిగా ఎలా ప్రమాణ స్వీకారం చేయించారని ప్రశ్నల వర్షం కురిపించారు. గో సంరక్షకులను తుపాకీతో కాలిస్తే ఇంకా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. సీఎం వెనుక మజ్లిస్ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ఉన్నారని ఆరోపించారు. అసదుద్దీన్ డి ఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్, మజ్లిస్ ఆడుతున్న నాటకాలని ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు రాజ్యాంగాన్ని ఇద్దరే చదివినట్లున్నారని విమర్శించారు. ఒక వర్గం మెప్పు కోసం కాంగ్రెస్ చేసే ప్రయత్నం చట్ట వ్యతిరేకమని ఆక్షేపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్‌కి మజ్లిస్ మద్దతు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ ఎన్నికలో ఎంఐఎం అభ్యర్థిని ఎందుకు నిలబెట్టలేదని నిలదీశారు. అజారుద్దీన్‌కి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే కాకముందే మంత్రి పదవిని అసదుద్దీన్ ఇప్పించుకున్నారని విమర్శించారు. హిందువులను విస్మరించిన సీఎం రేవంత్‌రెడ్డి మైనార్టీ నేతలకి పట్టం కడుతున్నారని ÷ర్ అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో హిందువులే కాంగ్రెస్‌కి దిమ్మ తిరిగే తీర్పు ఇవ్వబోతున్నారని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

# చరిత్ర సృష్టిద్దాం రండి



గాంధీనగర్: చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్య్రం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది. ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని
ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం.

అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు.

# టెక్నాలజీ ఎంత అవసరమో..అంత డేంజర్

హైదరాబాద్: డీప్‌ఫేక్‌పై మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. డీప్‌ఫేక్ అనేది పెద్ద గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. ఇప్పటికే ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకువెళ్ళానని.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనార్‌లు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్నారని తెలిపారు. ఈ కేసును సీపీ సజ్జనార్ స్వయంగా పర్యవేక్షిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉందని.. ప్రజలకు పోలీసులు అండగా ఉన్నారని తెలిపారు. ఎవరూ డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని... కానీ దాని వల్ల ముప్పు కూడా ఉందన్నారు. ప్రభుత్వాలు కూడా దీనిపై ప్రత్యేక చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. లేదంటే భవిష్యత్‌లో మరిన్ని ఇబ్బందులు ఎదురుకునే అవకాశం ఉంటుందని మెగాస్టార్ చిరంజీవి పేర్కొన్నారు.మెగాస్టార్ చిరంజీవి డీప్‌ఫేక్ అంశాన్ని సీరియస్ తీసుకున్నామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. డీప్‌ఫేక్ కేసులో సైబర్ నేరస్తుల మూలాలపై ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. సైబర్ నేరాల పట్ల ఆందోళనకు గురికావద్దని అన్నారు. ప్రజల్లో ఎంతో అవగాహన తీసుకువస్తున్నామని.. అయినప్పటికీ డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్, ఇతర సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. పిల్లలు 5 వేలు, 10 వేల కోసం సైబర్ నేరస్తులకు మ్యూల్ అకౌంట్స్ ఇస్తున్నారని.. దీని వల్ల పెద్దలు కూడా కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని సీపీ వెల్లడించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టాస్క్ ఫోర్స్ శ్రీకాంత్ గౌడ్‌ను సస్పెండ్ చేశామన్నారు. ప్రస్తుతం నిందితులు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఉప్పలపాటి సతీష్‌పై సీఐడీ, జీఎస్టీ కేసులు ఉన్నాయన్నారు. నిందితుల కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేశామని.. త్వరలో నిందితులను పట్టుకుంటామని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ఏక్తా దివస్ 2025లో భాగంగా నె÷-లకెస్ రోడ్డులోని పీపుల్స్ ఎ÷-లాజాలో 'ఐక్యత రన్'ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నటుడు చిరంజీవి హాజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. టీ హబ్ వద్ద నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో మాదాపూర్ డీసీపీ రితిరాజ్ పాల్గొన్నారు. ఇతర ప్రాంతాల్లోనూ నిర్వహించిన కార్యక్రమాల్లో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# ఏడాదిపాటు పటేల్ జయంతి ఉత్సవాలు

హైదరాబాద్:ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు.
హైదరాబాద్‌లో నిర్వహించిన యూనిటీ రన్‌లో వెంకయ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు. సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. కేవలం నెహ్రూ కుటుంబమే కాంగ్రెస్‌కు నచ్చుతుందన్నారు. కాంగ్రెస్‌కు దేశమంటే నెహ్రూ, నెహ్రూ అంటే దేశమని.. నెహ్రూ తప్ప కాంగ్రెస్‌కు ఎవ్వరూ అవసరం లేదని విమర్శలు గుప్పించారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను ద్రోహం చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది అంటూ విరుచుకుపడ్డారు. పటేల్‌ను వెన్నుపోటు పొడిచిన చరిత్ర కాంగ్రెస్ ది అంటూ ఆరోపించారు. పటేల్‌ను తెలంగాణ బిడ్డలు ఎవరూ మర్చిపోరని.. సర్దార్ చేసిన త్యాగమే తెలంగాణ అని చెప్పుకొచ్చారు. పటేల్ చొరవతోనే తెలంగాణలో
మూడు రంగుల జెండా ఎగిరిందని కేంద్రమంత్రి తెలిపారు. నిజాం నిరంకుశత్వంపై ఉక్కు పాదం మోపిన ఘనుడు పటేల్ అని పేర్కొన్నారు. నిజాం మెడలు వంచి తెలంగాణ గడ్డ మీద మూడు రంగుల జెండా ఎగరవేశారన్నారు. ఈ ఏడాది అంతా పటేల్ 150 జయంతి ఉత్సవాలను తెలంగాణలో ప్రతి ఇంట్లో ఘనంగా జరుపుకోవాలని కోరారు. ఆయన స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతి పౌరుడు పటేల్ చరిత్ర తెలుసుకోవాలని సూచించారు. సర్దార్ స్ఫూర్తితో ప్రధాని మోడీ అడుగులు వేస్తున్నారని.. వికసిత భారత్ లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఉక్కు సంకల్పంతో నిజాం మెడలు వంచిన ఘనుడు పటేల్ అని రాజ్యసభ సభ్యు లక్ష్మణ్ అన్నారు. దేశ ఐక్యత కోసం కృషి చేసిన ఉక్కు నేత పటేల్ అని కొనియాడారు. సర్దార్‌ను గౌరవించడానికి కూడా కొన్ని పార్టీలు ఇష్టపడటం లేదని విమర్శించారు. యువతకు స్ఫూర్తిగా అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించిన ఘనత మోడీది అని చెప్పుకొచ్చారు. దేశానికి పటేల్ స్ఫూర్తిగా కావాలని లక్ష్మణ్ ఆకాంక్షించారు. పటేల్ చరిత్రను కనుమరుగు చేశారని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. దేశ సమగ్రత కోసం పాటు పడిన వ్యక్తి పటేల్ అని అన్నారు. ఇవాళ స్వేచ్ఛా వాయువులు పిలుస్తున్నామంటే పటేల్ త్యాగఫలితమే అని తెలిపారు. నగరంలో అతిపెద్ద పటేల్ విగ్రహాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

# ఓట్లడగానికి వస్తే కర్రుకాల్చి వాతపెట్టండి

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరఫున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్‌షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు..కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉననా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే సరాతం కాల్చి వాతలు పెట్టాలన్నారు.

# మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం



వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించిన సీఎం రేవంత్ సమ్మయ్య నగర్, పోతన నగర్, రంగంపేటలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ.. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించనున్నట్లు ప్రకటించారు. వరద బాధితులకు తక్షణ సాయం కింద రూ. 15 వేలు అందించనున్నట్లు ప్రకటించారు. పంట నష్టం అంచనా వేయాలని.. పంట నష్టం అంచనాలో ప్రజా ప్రతినిధులను తీసుకెళ్లాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణకు కేంద్రం మొండిచేయి చూపితే ఊరుకోమని అన్నారు. పేరుకుపోయిన చెత్తనంతా క్లియర్ చేయాలని.. ఓరుగల్లును త్వరగా పునరుద్ధరించాలని సీఎం రేవంత్ అన్నారు. నాలాలపై అక్రమ నిర్మాణాలు గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని శాఖలతో సమన్వయంగా ముందుకెళ్లాలని.. కేంద్రం నుంచి నిధులు తీసుకురావాలని అన్నారు. బాగా దెబ్బతిన్న ఇందిరమ్మ ఇండ్లకు స్పెషల్ కోటా కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. వరంగల్ నగరంలో చెరువులు నాళాల కబ్జాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వదలొద్దని హెచ్చరించారు. ఫ్లడ్ వాటర్ మేనేజ్‌మెంట్‌పై ఇరిగేషన్ శాఖ సంసిద్ధంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. అన్ని శాఖలు ఇరిగేషన్ శాఖతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం లేక సమస్యలు పెరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. చెరువుల ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లోపై లెక్కలు పక్కాగా ఉండాలని ఆదేశించారు.
నాళాల కబ్జాపై ఉక్కు పాదం మోపాలని వార్నింగ్ ఇచ్చారు. ఒక్కరితో వందల మంది ఆగం కావద్దని సూచించారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక ప్రణాళిక ఉండాలని ఆజ్ఞాపించారు. ఇసుక మేటలు వేసిన పొలాల్లో ఎన్ఆర్ఈజీఎస్ కింద పనులు చేయాలని సూచించారు. ఇండ్లు కోల్పోయిన వాళ్ల లిస్ట్ సిద్ధం చేసి ఇండ్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్, ఇరిగేషన్ శాఖల మధ్య సమన్వయ లోపంతోనే ముంపు తీవ్రత పెరిగిందని చెప్పుకొచ్చారు. మరోసారి ఇలాంటి ఘటన జరగకుండా చూసుకోవాలని, వరద ప్రభావంపై పూర్తి నివేదికలు ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో అధికారులు విజిట్ చేయాలని హుకుం జారీ చేశారు. మొంథా తుఫానుపై ఆస్తి, పంట నష్టం అంచనాలు చేసే సమయంలో ప్రజాప్రతినిధులను తీసుకెళ్లాలని సూచించారు. ఇన్‌చార్జ్ మంత్రులు, కలెక్టర్లతో నివేదికలు తయారుచేయాలని ఆదేశించారు. ప్రాణ నష్టం, పశు సంపద నష్టంపై నివేదికలు తెప్పించాలని ఆజ్ఞాపించారు. తుఫానుకి దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని ఆదేశించారు. క్లౌడ్ బరస్ట్‌లు భవిష్యత్‌లోనూ వస్తాయని తెలిపారు. వర్ష ప్రభావిత సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు కేంద్ర నిధులు కూడా తెచ్చుకుందామని తెలిపారు. గతంలో కేంద్ర నిధులు వాడుకోలేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతి రూపాయి వచ్చేలా రాష్ట్ర అధికారులు నివేదికలు తయారు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు, కలెక్టర్ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని ఆజ్ఞాపించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నష్టపరిహారం ఇస్తున్నామని ప్రకటించారు. పొలాల్లో ఇసుక మేటలు తొలగించేందుకు ఎకరాకు రూ.లక్ష అయినా ఇస్తామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వ భవనాలు, రోడ్లు, ఇండ్లు, పంటలు, పశువుల నష్టంపై పూర్తి నివేదిక కావాలని ఆదేశించారు. అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పూర్తిస్థాయి నష్టాన్ని అంచనా వేయాలని ఆజ్ఞాపించారు. ప్రజాప్రతినిధులు తమ నియోజకవర్గాలకు సంబంధించి కలెక్టర్లకు రిపోర్ట్ ఇవ్వాలని సూచించారు. ప్రతి ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం అందజేస్తామని పేర్కొన్నారు.

# రెండేళ్లలోనే రాష్టాన్ని భ్రష్టు పట్టించిన కాంగ్రెస్



హైదరాబాద్: రెండేళ్లలోనే రాష్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవన్ లో పలువురు ఎంఐఎం నాయకులకు కండువా కప్పి గులాబీ పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. నోటికొచ్చిన హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తాం.. యువతులకు స్కూటీలు ఇస్తాం.. వృద్ధులకు నాలుగు వేల పెన్షన్ ఇస్తామంటూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్, ఒక్క హామీని కూడా అమలు చేయలేదని దుయ్యబట్టారు. ఇలాంటి సమయంలోనే ప్రజలు తెలివిగా ఆలోచించాలని పిలుపునిచ్చారు. రాష్టాన్ని కాంగ్రెస్ పార్టీ ఎలా దారి తప్పించిందో గుర్తుచేసుకోవాలని అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డబ్బులు ఇచ్చి ప్రలోభ పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని.. ఆ డబ్బులు తీసుకొని మిగితా బాకీ డబ్బులు ఎప్పుడిస్తారో నిలదీయా లన్నారు. ఇవి కారుకు, బుల్డోజర్‌కు మధ్య జరుగుతున్న ఎన్నికలని అభివర్ణించారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టిన ఈ బుల్డోజర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధిచెప్పాలని పిలుపునిచ్చారు. కొందరు కాంగ్రెస్ నేతలు ప్రజలపై బెదిరింపులకు దిగుతున్నారని.. వారికి ఎవ్వరూ భయపడాల్సిన పనిలేదని ధైర్యం చెప్పారు. ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్ హఠాన్మరణంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

# ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

అమరావతి: ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విరమించిన యాజమాన్యాలు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు అంగీకారం తెలిపాయి. వెంటనే మరో రూ.250 కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం సమావేశమయ్యారు. నవంబర్ చివరికల్లా పెండింగ్ బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రాథమికంగా రూ.250 కోట్ల బకాయిలు విడుదల చేసింది. దశల వారీగా మిగిలిన బకాయిలూ చెల్లిస్తామని ప్రకటించింది. అయినా సమ్మె కొనసాగించడంతో మొత్తం బకాయిలు వన్ టైం సెటిల్‌మెంట్ కింద నవంబర్ చివరికల్లా చెల్లించాలని నిర్ణయిం చింది.



మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల అసోషియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ క్రమంలో సమ్మె విరమించాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉన్న స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించింది. వైద్య సేవా పథకం కింద సేవలన్నింటినీ పునఃప్రారంభించాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రకటించింది. నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. అన్ని బకాయిల పరిష్కారానికి ఒకేసారి సెటిల్‌మెంట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని పేర్కొంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అసోసియే షన్ పేర్కొంది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సుధాకర్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి, వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


# రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థిని ప్రతిభ: ..... ప్రిన్సిపల్,సంగేపు నాగేశ్వర రావు..

**ఉదయం న్యూస్ రుద్రవరం.**




విజయవాడలో అక్టోబర్ 21, 22, 23 తేదీలలో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీలలో, రుద్రవరం ఆదర్శ పాఠశాల %డ% జూనియర్ కళాశాల విద్యార్థిని ఐ. మహేశ్వరీ అద్భుత ప్రతిభ కనబరచి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వరరావు తెలిపారు. పాఠశాల విద్యార్థులు క్రీడలలో రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరచడం గర్వకారణం అని పేర్కొన్నారు. జె.డీ శ్రైహేరా సుల్తానా ,జిల్లా విద్యాధికారి శజనార్ధన్ రెడ్డి , శంకర్ ప్రసాద్ మండల విద్యశాఖాధికారులు,అందరికీ కృతజ్ఞతలు చెప్పారు.మరి ముఖ్యంగా ఈ విజయానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు నీ ప్రిన్సిపాల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ విద్యార్థినిని, ఉపాధ్యాయ బృందం, సహ విద్యార్థులు హర్షంగా అభినందించారు.

# ఆంధ్రప్రదేశ్ ఖ్యాతిని ప్రపంచస్థాయి లో నిలుపుదాం : ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ : పస్పిల్ మున్నా

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుల్లో ప్రతి క్రీడకు సంబంధించి ఆణిముత్యాలు ఉన్నారని చదువుతో పాటు క్రీడల్లో ప్రతిఒక్కరూ రాణించాలని ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు.ఈ సందర్భంగా గోవా రాష్ట్రం లో జరిగిన యూత్ గేమ్స్ ఫెడరేషన్ నేషనల్ వాలీబాల్ ఛాంపియన్షిప్ 2025 -2026 నిర్వహించిన జాతీయస్థాయి వాలీబాల్ మీట్ కి ఆంధ్రప్రదేశ్ నుంచి వాలీబాల్ టీం కి కోచ్ గా హాజరయారు. అక్కడ జరిగిన క్రీడా పోటీల్లో తను కోచ్ గా తీసుకెళ్లిన ఆంధ్రప్రదేశ్ టీం మొదటిస్థానం (%షఱఅఅవతీం%) గా గెలుపొందడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ యొక్క టీమ్ లో అమరావతి లోని ప్రముఖ చలపతి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు మరియు ఆత్మకూర్ కి చెందిన జిన్నా.ఖాసిం మనవడు పఠాన్.రెహాన్ ఖాన్ ఉన్నారని ఈ యొక్క విద్యార్థి ఆత్మకూర్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ లో పడవ తరగతి చదువుతున్నాడు అని తెలిపారు.ఈ విద్యార్తి టీం లో సెట్టర్ గా మంచి ప్రతిభ కనబరిచారని తెలిపారు. ఈ యొక్క ఈవెంట్ లో గోవా,మహారాష్ట్ర,ఉత్తరప్రదేశ్, కేరళ,తమిళనాడు కి చెందిన జట్లు పాల్గొన్నాయి.మహారాష్ట్ర టీం మీదుగా సీనియర్స్ విభాగంలో ఆంధ్రా టీం గెలవగా, కబడ్డీ విభాగంలో ఉత్తరప్రదేశ్ మీద ఆంధ్రా టీం పోటీ పడి రన్నర్స్ గా నిలవడం జరిగింది. ఆంధ్రా తరపున ఆడిన క్రీడల్లో వాలీబాల్ విభాగంలో ఆంధ్రా టీం %ఔ×చీచీఱ=ూ% గా నిలువగా, కబడ్డీ టీమ్ %=ఖచీచీఱ=ూ% గా నిలిచింది. గెలుపొందిన జట్లు గోవా క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ.రమేష్ తవాడ్కర్ గారి చేతుల మీదుగా ట్రోఫీ మరియు సర్టిఫికెట్ లు అందుకున్నారు. వీరిలో సెలెక్షన్ వచ్చిన వారు డిసెంబర్ నెల చివర్లో నేపాల్ లో జరిగే అంతర్జాతీయ వాలీబాల్ యూత్ గేమ్స్ ఫెడరేషన్ ఇండియా ఈవెంట్ లో పాల్గొంటారు అని తెలిపారు. త్వరలో ఆంధ్రా క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారిని,ఏపీ స్పోర్ట్స్ చైర్మన్ రవి నాయుడు గారిని మరియు శ్రీశైలం శాసనసభ్యులు శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారిని కలవనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ వాలీబాల్ లెవెల్ - 2 శిక్షకులు నక్క.శ్రీనివాస్ యాదవ్ గారు, చలపతి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ రాజా గారు,గౌస్ ఖాన్ గారు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీది ప్రజాపాలన కాదు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



ప్రజా విధ్వంస పాలన. పాలనాపరంగా ప్రభుత్వం విఫలం. మైనార్టీలను మభ్యపెట్టానికే అజారుద్దీన్ కు మంత్రి పదవి.ప్రజల హృదయాలలో నిలిచిన నాయకుడు మాగంటి. గోపీనాథ్.మాట....ముచ్చటలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

మాజీ మంత్ర సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో బాగంగా రహ్మత్ నగర్ అమర్ టీ పయింట్ లో మాట ముచ్చట కార్యక్రమములో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో రోజురోజుకు దిగజారుతున్న కాంగ్రెస్ పార్టీ దుస్థితిని కాపాడుకోవటానికి మైనారిటీలను మభ్యపెట్టడానికి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇస్తున్నారని ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ క్యాబినెట్ విస్తరించడం కాంగ్రెస్ పార్టీ అనైతికతకు నిదర్శనం అని అన్నారు. పాలనలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని పరిశుభ్రత పడకేసింది,బస్తీ దవాఖానలకు సుస్తీ చేసిందని,మంచినీటి కొరత ఏర్పడిందని,కరెంట్ కోతలకు దిక్కులేదని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని దుయ్యబట్టారు. హైడ్రా తీసుకొచ్చి పేదవాళ్ల ఇండ్లను కూల్చి వాళ్ల ఉసురుపోసుకుంటుందని అన్నారు. మాట ముచ్చట కార్యక్రమములో బాగంగా చాయ్ హోటల్ యాజమాని వాజీద్ తో మాట్లాడడం జరిగింది అని వాజీద్ తన ఆవేదన వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వ్యాపారాలు కూలిపోయాయి అని సామాన్యుని జీవితం దుర్భరంగా మారిందని మాగంటి.గోపీనాథ్ అందుబాటులో ఉండి అభివృద్ధి చేశారని ఖచ్చితంగా మాగంటి.సునీత గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు . వనపర్తి నియోజకవర్గ నాయకులు మాగంటి.సునీత గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని నిరంజన్ రెడ్డి అన్నారు.

# మోదీ కార్మిక వ్యతిరేక విధానాల పై మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కండి..ఘనంగా ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు....

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని 1920 అక్టోబర్ 31 న ముంబై నగరం లో స్వాతంత్ర సమరయోధులు లాలలజపతిరాయ్, మోతిలాల్ నెహ్రూ, బలగంగాధర్ తిలక్, మహమ్మద్ అలీ జిన్నా తదితరులు దేశంలో కార్మిక వర్గాన్ని ఐక్యం చేయడానికి ఏర్పడిన మొట్టమొదట కార్మిక సంఘం ఏఐటియుసి అని అలాంటి ఘన చరిత్ర కలిగిన ఏఐటియుసి 105సంవత్సరాలుగా దేశ కార్మికుల పక్షన ఉద్యమిస్తూ ఉందని నేడు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై,లేబర్ కోడ్స్ రద్దు కై ఏఐటీయూసీ మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు సిపిఐ తాలూకా కార్యదర్శి ప్రతాప్ లు పిలుపునిచ్చారు.. ఏఐటియుసి 106 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆత్మకూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం గౌడ్ సెంటర్ లో సిపిఐ కార్యాలయం దగ్గర ఏఐటియుసి జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంనకు ఏఐటియుసి పట్టణ నాయకులు చాంద్, లల్లు అహమద్ హుసేన్,అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటియుసి అని బ్రిటిష్ వారిని తరిమికొట్టి సంపూర్ణ స్వాతంత్రం కావాలని పోరాటం కొనసాగించిందన్నారు. అనంతరం ఈ దేశంలో కార్మిక వర్గానికి వెన్నుగా నిలిచి ఎన్నో నిర్బంధాలు అరెస్టులు జైలు ఎదురైన ఎదుర్కొని అనేక కార్మిక చట్టాలను రూపకల్పన చేసిన చరిత్ర ఏఐటియుసి దేనన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలను శ్రమ చేసి కాపాడిందని అలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను నేడు అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం తన మిత్రులకు ఆదాని అంబానీలకు కట్టపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నాడని ఇది ముమ్మాటికి దేశ ఆర్థిక భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఎన్నో ఏళ్లుగా అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని సంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత లేని పరిస్థితి ఉందన్నారు.. తక్షణమే ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు స్కీం కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి వేతనాలు పెంపుదల చేయాలన్నారు విశాఖ ఉక్కు పరిరక్షణకు అనేక ప్రాణ త్యాగాలు చేశారని అలాంటి ఉక్కు ప్రైవేటుకరణను అడ్డుకుంటామన్నారు.. ఆటో అమాలి భవన నిర్మాణ తదితర కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు దేశంలో మోడీ తా అంటే రాష్ట్రంలో చంద్రబాబు జగన్ పవన్ తందానా అంటూ కాలయాపన చేస్తున్నారని కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని వారు విమర్శించారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తపల్లి పట్టణ నాయకులు వెంకట శివుడు మూర్తి జాబి మున్న వెంకటేశ్వర్లు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు..

# ఇనిస్ట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో స్మార్ట్ ఆశీర్వాద్ ప్రాజెక్టుల ప్రోగ్రాం

**కర్నూల్ ( ఉదయం న్యూస్)**



అర్బన్లో ఉన్న కోట్ల విజయభాస్కర్ రెడ్డి మెమోరియల్ హై స్కూలు,లేబర్ కాలనీ,కర్నూలు నందు అయోడిన్ లోపం వలన కలిగే ఆరోగ్య సమస్యల పైన సూక్ష్మ పోషకాహారం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ ప్రోగ్రాం కి హెడ్మాస్టర్ రాజేశ్వర్ రెడ్డి ,హెల్త్ ఆఫీసర్ మరియు ఏఎన్ఎం హాజరయ్యారు డాక్టర్ వెంకట నాగ కందనహోలాల్సుబ్బరాజు కర్నూల్ మెడికల్ కాలేజీ నందు అసోసియేట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ మనం తినే రోజువారి భోజనంలో ప్రతిరోజు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా ఉండేలా అదే రకంగా పండ్లు ప్రతిరోజుమనం తినే రోజువారి భోజనంలో ప్రతిరోజు ఆకుకూరలు కూరగాయలు ఎక్కువగా ఉండేలా అదే రకంగా పండ్లు ప్రతిరోజు తినేలా చూసుకోవాలని తెలిపారు. స్కూల్ హెడ్మాస్టర్ ,మెడికల్ ఆఫీసర్.అదేవిధంగా ఈ కార్యక్రమానికి డిస్టిక్ కో ఆర్డినేటర్ వేణుగోపాల్ , ఏఎన్ఎం, ఎం ఎల్ హెచ్ పి, పాఠశాల సిబ్బంది మరియు గ్లోబల్ ఐడి డెఫిషియన్సీ డిసార్డర్ పరంగా మాట్లాడినారు ఐజీడి సిబ్బంది ఈ కార్యక్రమానికి అవుట్ రీచ్ వర్కర్స్ కిరణ్ శాంత్ రాజ్ ,కొండయ్య, సుధాకర్, హనుమంతు, హాజరు కావడం జరిగింది.

# కార్పొరేట్ల సేవలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**పనిగంటలు పెంపుకు వ్యతిరేకంగా పోరాడుదాం**

**నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి**

**ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఎమ్మిగనూరు పట్టణంలో కార్మికుల హక్కులకై నిరంతరం పోరాటల నిర్వహిస్తున్న ఏఐటియుసి 106,వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ కార్యాలయం దగ్గర ఏఐటీయూసీ జండా ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసి తాలూకా అధ్యక్షుడు వీరేష్ ఎగరవేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది

ఈ సందర్భంగా ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మగురుడు, వీరేష్,ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నరసింహారెడ్డి,విజేంద్ర మాట్లాడుతూ 106ఏళ్ల క్రితం దేశంలో ఏర్పడిన మొట్ట మొదటి కార్మిక సంఘం, దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సంఘం, బానిస వ్యవస్థకి వ్యతిరేకంగా పోరాటం చేసిన సంఘం, దేశంలో మౌలిక సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల రక్షణ కోసం పోరాటం చేసిన సంఘం ఏఐటీయూసీ అని తెలిపారు. 106వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాల్సిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. పోరాటాల ద్వారా సాధించుకున్న అన్ని హక్కులను కాలరాసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యవహారశైలి ఉందని , కార్పొరేట్ల సేవలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మునిగి తేలుతున్నాయని ఆరోపించారు. కార్మిక ఓట్లతో గద్దె నెక్కిన ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ఆరోపించారు

8 గంటల పనిదినాలు, 44 కార్మిక చట్టాలు, కార్మిక సంఘం ఏర్పాటు, సమ్మె హక్కు, పారిశ్రామిక వివాదాల చట్టం తదితర అనేక చట్టాలు సాధించుకొని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంలో పొందుపరిచిన వీటన్నిటికి తిలోదికాలు ఇచ్చి నాలుగు లేబర్ కోడ్లు అమలు పరచడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చర్యలు పాల్పడిందని విమర్శించారు. కార్మిక చట్టాలు సాధించుకోవడం, నాలుగు లేబర్ కోడ్లు ఉపసంహరించేందుకు కోసం పోరాటాలు చేసేందుకు 31వ తేదీన కార్మిక వర్గం ప్రతిజ్ఞ చేయాలన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సెంట్రల్ లేబర్ పాలసీ... ఆ నాలుగు లేబర్ కోడ్లను మరింత బలోపేతం చేయడం, కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా ఉంది తప్ప కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం కాపాడుకునే విధంగా లేదన్నారు. కార్మిక సంఘాలతో చర్చించకుండా డ్రాఫ్ట్ ప్రవేశపెట్టడాన్ని కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం, నాలుగు లేబర్ పాలసీలకు వ్యతిరేకంగా నవంబర్ 26వ తేదీన దేశ వ్యాప్తంగా 12 కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, వివిధ రాష్ట్రాలలో ఉన్న కార్మిక సంఘాలు ఐక్యంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాయని, జిల్లాలో కూడా నిరసన ప్రదర్శనలు చేయాలని పిలుపునిచ్చారు. కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సిపిఐ నాయకులు రంగన్న,పంపన్న గౌడ్,దాదావాలి, కేజీ జబ్బర్,శివ, వీరాంజి గౌడ్, శ్రీరాములు, మాలిక్, వీరేష్, భీమేష్, నరసింహులు, నాగరాజు,రవి తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రోడ్డు పై బైఠాయించిన విద్యార్థులు

**కడితోట G.హొసల్లి బదినేహాళ్ కుంటానహాళ్ ఉప్పరహాళ్ ఈ గ్రామాలకు సమయానికి బస్సు ఇవ్వాలని DSF విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రోడ్డు పై బైఠాయించిన విద్యార్థులు**



**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్)**

శుక్రవారం:- RTCడిపో అసిస్టెంట్ మేనేజర్ మల్లికార్జున సార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది....

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ బాలు మాట్లాడుతూ...... వివిధ గ్రామాల నుండి అనేక మంది విద్యార్థులు కళాశాలలకు చదువుకోవడానికి ఆదోని పట్టణానికి వస్తున్నారు. కానీ విద్యార్థులకు సమయానికి బస్సు రాకపోవడంతో కడితోట G.హొసల్లి బదినేహాళ్ కుంటానహాళ్ ఉప్పరహాళ్ ఈ గ్రామాల విద్యార్థులు రోజు చాలా ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి ఏర్పడింది గతంలోనే ఆర్టీసీ అధికారులకు విద్యార్థులు తెలియజేశారు మాకు సమయానికి బస్సు కావాలని కానీ స్పందించకపోవడంతో డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు రోడ్డున బైఠాయించడం జరిగింది అనంతరం టూ టౌన్ SI రామనాథ్ సార్ గారు నేను బస్సు వచ్చే విధంగా మాట్లాడుతానని అక్కడి నుండి విద్యార్థులను పిలుచుకొని RTC డిపో దగ్గరికి వెళ్లడం జరిగింది.. స్థానికంగా ఉన్నటువంటి డిపో అసిస్టెంట్ మల్లికార్జున సార్ గారు ఈ విషయం పైన తక్షణమే సమయానికి బస్సు వచ్చే విధంగా అలాగే అదనంగా బస్సు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రహ్మాన్ ప్రతాప్ రెడ్డి అభిషేక్ విజయ్ సాఫియ బేగం రజినీ తేజస్విని శివకుమారి తదితరులు పాల్గొనడం జరిగింది.

# మొంథా తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న మొక్కజొన్న,మునగ తోటల పంటలు

**ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల ఆవేదన.**



కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామంలో తుఫాను ప్రభావంతో మునగ తోటలు చెట్లు కూలిపోయి తీవ్రంగాదెబ్బతిని నష్టపోయింది. పండించిన పంట అప్పులు చేసి తిప్పలు పడి తిని తినక పంట చేతికివచ్చే సమయానికి కన్నులముందే తుఫాను దాటికి, మునగ తోటలు పంట వరద నీరుతో మునగ చెట్లు నేలకొరిగి పంట తీవ్రంగా నష్ట పోయిందని మునగ రైతులు షేక్ నూర్ ము ర్తుజా శీలం జయన్న. కదిరి సత్యాలు సయ్యద్ ఫరుక్ బెల్లం నాగలక్ష్మయ గోవిందరాజు శీలం మేరమ్మ మరి కొంతమంది రైతులు దాదాపుగా 350 ఎకరముల పొలంలో మునగ తోటలో సాగుచేస్తున్నాము అని వారు ఆవేదన వ్యక్తం చేసారు. హార్టికల్చర్ వాళ్ళు చొరవ తీసుకొని ప్రభుత్వానికి పరిహార నివేదికను సమర్పించవలసిన అవసరం ఉందని వారు అన్నారు. కాబట్టి ప్రభుత్వమే మమ్ములను ఆదుకొని పరిహారం ఇవ్వాలని ఆవేదన తో ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ముఖ్యమంత్రి చంద్రబాబు అపారఅనుభవంవల్లే తుఫాన్ లోప్రాణనష్టాన్నినివారించగలిగాం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆంధ్ర ప్రదేశ్ నువణికించిన మొంథాతుఫాన్నురాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో ఎదుర్కొన్న తీరు మహా అద్భుతమని ఉమ్మడి కడప జిల్లా డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి ఓ ప్రకటనలో కొనియాడారు.
మొంథా తుఫాన్ బలహీన పడడంతో రాష్ట్రానిశుక్రవారంకి ముప్పు తప్పిందనిఆయనఅన్నారు.మొంథా తుఫాన్ నేపథ్యంలో ముఖ్యమంత్రి తీసుకున్న ముందస్తు చర్యలను శుక్రవారంఓ ప్రకటనలో అభినందనలు, ధన్యవాదాలు తెలియజేశారు అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అపార అనుభవం, పాలనా దక్షత వల్లే మొంథా తుఫాన్ ప్రమాదం నుంచిఆంధ్రప్రదేశ్నుకాపాడుకోగలిగామన్నారు. ఏపీ ప్రజల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకున్న చిత్తశుద్ధికిఇదోతార్కాణమన్నారు.మొంథా తుఫాన్ బలహీన పడిన తర్వాతసీయంఏరియల్ సర్వేనిర్వహించడం.తుఫాను వల్ల నష్టపోయిన ప్రజలను స్వయంగాపరామర్శించడంతోపాటుబాధితులకుముఖ్యమంత్రి సహాయం అందించి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపడంస్ఫూర్తిదాయకమన్నారు.తుఫాను వల్ల పునరావాస కేంద్రాలకు తరలివచ్చిన ప్రతి కుటుంబానికి రూ.3,000 ఆర్థిక సహాయంఅందించాలనిప్రభుత్వంనిర్ణయించిందనీచెప్పారాయన.పునరావాస కేంద్రాల్లో ఉన్న వారికి, మత్స్యకార కుటుంబాలకు 25 నుంచి 50 కిలోల బియ్యంతో పాటు, పప్పు, నూనె, ఉల్లిగడ్డలు, బంగాళాదుంపలు, చక్కెర వంటి నిత్యావసరవస్తువులను పంపిణీచేయాలనిఅధికారులను ఆదేశించారనీ ఆపదలో ఉన్న ఆప్తులకుఆపన్నహస్తాన్ని అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకిమించినసియంనుతానుచూడలేదన్నారు.అదేవిధంగా తుఫాను కారణంగాప్రాణాలుకోల్పోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షలపరిహారంఅందజేయనున్నట్లు సీఎం ప్రకటించారని తెలియజేసిన దాదాపు 87 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగినట్లు అంచనాలను అధికారుల ద్వారా తక్షణం సమాచారాన్ని సేకరించడం సీఎం పాలనా దక్షతకు నిదర్శనమని కొనియాడారు.తుఫానుతీరందాటినతర్వాతకూడాఅప్రమత్తంగాఉండాలని,సహాయకచర్యలపైఎప్పటికప్పుడ ుసమీక్షించాలనిముఖ్యమంత్రిఅధికారులనుఆదేశించడంకర్తవ్యనిర్వహణలో ఆయనకున్న చిత్తశుద్ధిని,సమయస్ఫూర్తినితెలియజేసిందన్నారు.మొంథా తుఫాన్ హెచ్చరికలనేపథ్యంలో పరిధిలో అప్రమత్తతో వ్యవహరించి, ప్రజలకు బాసటగా నిలిచిన
ఎమ్మెల్యేలు, అధికారులను ఆయన ఈసందర్భంగా అభినందించారు.

# రుషికొండ ప్యాలెస్ ను మ్యూజియంగా మార్చాలి

**ఉదయం న్యూస్**

రాష్ట్రంలోని విద్యావంతుల ఎవరైనా సైన్స్ మ్యూజియం చూడాలి తిరుపతి లేదా హైదరాబాద్ కు వెళ్లాల్సిందే. తిరుపతిలోని రీజినల్ సైన్స్ సెంటర్ తప్ప రాష్ట్రంలో పెద్దగా విద్య, వైజ్ఞానిక భవనాలు లేవు. రాజమండ్రిలో స్థాపించేందుకు పాలకులు ప్రతిపాదనలు చేస్తున్నామన్నారు. అయితే అభివృద్ధిలో వెనకబడి ఉన్న ఉత్తరాంధ్రకు అటువంటి ప్రతిపాదనలు ఏమీ లేవు. మరోవైపు ఈ ప్యాలెస్ ను లాభార్జన వ్యాపారం కోసం కాకుండా శాస్త్ర, సాంకేతిక, సంస్కృతిక మ్యూజియంగా, ఉత్తరాంధ్ర సాంస్కృతిక వారసత్వ కేంద్రంగా తీర్చిదిద్దాలి. రాష్ట్రంలోని అనేకమంది మేధావులు, ప్రముఖులు ప్రజలు కోరుతున్నారు. ఈ ప్యాలెస్ ను మ్యూజియంగా మార్చడం ద్వారా, మన రాష్ట్ర, ఉత్తరాంధ్ర ఖ్యాతిని, చరిత్రను చాటి చెప్పేందుకు ఈ ప్యాలెస్ వేదికగా నిలుస్తుంది. యువత, చిన్నారులు, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సైన్స్ పట్ల ఆసక్తిని, మన సాంస్కృత కలలపై అవగాహనను పెంపొందించేందుకు ఉపయోగపడుతుందని బ్రాహ్మణ కొట్కూరు తెలుగుదేశం నాయకుడు మిట్టీ సురేష్ అన్నారు. వందల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్యాలెస్ భవనాలు దుర్వినియోగం కాకుండా ఉంటాయి. దీని భవిష్యత్తులో ప్రఖ్యాత మ్యూజియంగా తీర్చిదిద్దడం ద్వారా జాతీయ,



అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించవచ్చు. టూరిజం కూడా అభివృద్ధి అవుతుంది. ఈ నైపద్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిజంగా, పారదర్శకంగా జరగాలి. ఋషికొండ ప్యాలెస్ ను విద్యార్థులకు ఉపయోగపడేలా మ్యూజియంగా మార్చాలి. అని కోరుతూ రాష్ట్రంలోని ప్రజలు మెయిల్ ద్వారా తమ అభిప్రాయాన్ని పంపించాలి. ప్రభుత్వం కూడా, ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి ఋషికొండ ప్యాలెస్ ను మ్యూజియంగా మార్చేందుకు కృషి చేయాలని మిట్టీ సురేష్ అన్నారు

# అధికారులకుమునగ రైతుల గోడు పట్టదా? :ఏపీ రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

కొత్తపల్లి: మొంతి తుఫాన్ దాటికి మండలంలోని ముసలమడుగు పెద్ద గుమ్మడాపురం ఎర్రమట గ్రామాల్లో మునగ చెట్లు మొత్తం కూలిపోయి నష్టం జరిగితే హార్టికల్చర్ అధికారులు రైతుల వైపు కన్నెత్తి చూడడం లేదని మునగ రైతుల గోడు అధికారులకు పట్టదా? అనిఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులుఏ రాజశేఖర్వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ స్వాములు విమర్శించారు శుక్రవారం నాడు రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ముసలమడుగు పెద్ద గుమ్మడాపురం గ్రామాల్లో తుఫాన్ దాటికి దెబ్బతిన్న మునగ తోటలను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముసలమడుగు పెద్ద గుమ్మడాపురం ఎర్రమటం గ్రామాల్లో దాదాపు 500 ఎకరాలకు పైగా రైతులు మునగలు సాగు చేశారు మొంతి తుఫాన్



దాటికి మునగ చెట్లలన్ని నేల వాలి పంట చేతికి వచ్చే సమయంలో కూలిపోయాయి ఎకరాకు దాదాపు లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి మునగ రైతు తీవ్రంగా నష్టపోయారు జిల్లా కలెక్టర్ నష్టపోయిన రైతులను ఆదుకుంటామని పత్రికల ప్రకటనలకే పరిమితమైంది స్థానికంగా ఉన్న హార్టికల్చర్ అధికారులు గానీ అగ్రికల్చర్ అధికారులు గానీ నష్టపోయిన పంటల వైపు కన్నెత్తి చూడడం లేదనిఆరోపించారునష్టపోయినపంట పొలాల వైపు కన్నెత్తి చూడని అధికారులు ఎలాంటి నష్టం జరగలేదని ప్రభుత్వానికి తప్పుడు నివేదికలు పంపి నష్టపోయిన రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు
జిల్లా ఉన్నతాధికారులు తుఫాన్ దాటికి కూలిపోయిన మునగ తోటలో పర్యటించి నష్టపోయిన మునగ రైతులను ఆదుకోవాలని ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్ సంజీవ రాయుడు వెంకటేశ్వర గౌడ్ ముసలమడుగు వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా ముసలమడుగు గ్రామ సర్పంచ్ జమ్మిలాబీ మాజీ ఎంపీటీసీ నూరు ముర్తుజా అచ్చన్న జయన్న మౌలాలి రామకృష్ణారెడ్డి శిల మేరమ్మ ఆలం కన్నా అబ్దుల్ హుస్సేన్ రహంతుల్లా గఫూర్ తదితరులు పాల్గొన్నారు

# పులుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత....... ఎఫ్‌డి పీటీ - బి. విజయ్ కుమార్

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ (ఎఫ్‌డి పీటీ)గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి. విజయ్ కుమార్ మొట్టమొదటిసారిగా రుద్రవరం రేంజ్‌లో పర్యటించారు. రుద్రవరం పరిధిలో ఉన్న పరిస్థితులను, అటవీ సంరక్షణ చర్యలను సమీక్షించేందుకు ఆయన పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రుద్రవరం, ఇతర వర్క్ సీయర్ అధికారులతో కలిసి రుద్రవరం పరిధిలోని పనులు, అహోబిలం వైపు గల ప్రాంతాలలో అటవీ సంరక్షణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజ్ చాలా ఏళ్లుగా నల్లమల అడవులలో ఎర్రచందనం కలిగిన ఏరియాలలో ఒకే ఒక్క రేంజ్ అని, మంచి వన్యప్రాణుల ఆవాసాలు ఉన్న ప్రదేశమని ఆయన పేర్కొన్నారు. రుద్రవరం వంటి ప్రదేశాలలో ప్రొటెక్షన్ మెరుగుపరచాలని, దీనికోసం క్షేత్రస్థాయి అధికారుల నుండి డిప్యూటీ డైరెక్టర్ వరకు అందరినీ సమన్వయం చేయాలని తెలిపారు. అడవిపై దాడి చేసి, పోచింగ్ చేసి, జంతువులను చంపడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోచింగ్‌ను అరికట్టడానికి టెక్నాలజీని, డ్రోన్‌లను ఉపయోగించనున్నట్లు, కొత్త టెక్నాలజీతో పాటు ఇంటెలిజెన్స్‌ను పెంచనున్నట్లు తెలిపారు. కొండల్లో సాయుధ దళాలను రంగంలోకి దించుతామని, ఎటువంటి నేరాలు జరిగినా తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సిబ్బందిలో సహకరించని వారిపై చర్యలు తీసుకుంటామని, అలాగే చిన్న స్థాయిలో గ్రామ స్థాయిలోని వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన నాయకులను కూడా అడవి, వన్యప్రాణులకు సంబంధించిన నేరాలపై దృష్టి ఉంచాలని కోరారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక అటవీ క్షేత్రాది కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సీపీ ఎం పి ఏ స్కీం కింద ప్రభుత్వం ఏర్పాటు చేసిన నర్సరీలో1 లక్ష2600 మొక్కలు వేప ఇప్ప , జుట్టేగు, నారేపి, నేరేడు ,ఎర్రచందనం, మొక్కలను పరిశీలించి ప్రైమరీ బ్రెడ్లను ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చారు,ఆయన వెంట సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.

# నో మొబైల్ డే కూడా ఒక ఉద్యమంగా మారాలి



**ఉదయం న్యూస్:-**

ఒకప్పుడు మనం గడియారని చూసేవాళ్లం, పత్రిక చదివే వాళ్ళం, మనుషులతో మాట్లాడే వాళ్లం. ఇప్పుడు మనం స్క్రీన్ చూస్తున్నాం. స్క్రోల్ చేస్తున్నాం. మెసేజ్లకు బానిసలు అయ్యాము. మనం అసలైన జీవనాభుతిని కోల్పోతున్నాం. ఈ నేపథ్యంలో ఒకరోజ చరవాణి లేకుండా జీవించగలమా అనే ప్రశ్నను మనకు మనమే వేసుకోవాల్సిన సమయం ఇది. ఒకరోజు మొబైల్ ను పక్కన పెట్టి జీవించడం అంటే మొదట్లో భయంగా అనిపించవచ్చు. కానీ కంగారు పడాల్సిన అవసరం లేదు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒకరోజు మొబైల్ లేకుండా ఉండటం వల్ల ఎదురయ్యే సమస్యలు యూపీఐ చెల్లింపులు, అత్యవసర కాల్స్, వీటికి పరిష్కారంగా కొంత నగదు చేతిలో ఉంచుకోవటం, సమీప వ్యక్తులతో కనెక్ట్ అవ్వడం, ముందుగా ముఖ్యమైన కొన్ని నంబర్లు రాసి ఉంచడం లాంటివి చేస్తే సరిపోతుంది. మొబైల్ ను పక్కన పెట్టి తర్వాత పుస్తకాన్ని తిరిగేయడం మొదలవుతుంది. కుటుంబంతో మాట్లాడే సమయం పెరుగుతుంది. మనసు ప్రశాంతంగా అనిపిస్తుంది. తగ్గించమన్నాం కదా అని టీవీకి అతుకపోకూడదు. ప్రతి నిమిషం స్క్రీన్ కి అంకితం అవ్వాల్సిన అవసరం లేదు. మన జీవితంలో నిశ్శబ్దం కూడా ఒక విలువైన అనుభవం. పాఠశాలలు, కళాశాలలు నెలలో ఒకరోజు నో మొబైల్ డేగ పాటించాలి. విద్యార్థులకు డిజిటల్ డీటాక్స్ గురించి అవగాహన కల్పించాలి. ఇంట్లో కుటుంబంగా కలిసి గడిపే సమయాన్ని ప్రోత్సహించాలి. ఐస్ బకెట్ చాలెంజ్, మూడు మొక్కలు నాటే సవాల్ లాగా, నో మొబైల్ డే కూడా ఒక ఉద్యమంగా మారాలి. ఈ చిన్న ప్రయోగం ఒక పెద్ద మార్పునకు నాంది కావచ్చు. మనం మనల్ని తిరిగి కనుగొనాలంటే, కొన్నిసార్లు టెక్నాలజీని పక్కన పెట్టాల్సిందే. మొబైల్ లేకుండా ఒక్కరోజు, జీవనానుభూతికి మొదటి అడుగు కావచ్చు.

# రాబోయే 20 ఏళ్లలో ఏ ఒక్క పార్టీ అధికారంలో ఉండదు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాబోయే 20 ఏళ్లలో ఏ ఒక్క పార్టీ అధికారంలో ఉండదు కేటీఆర్
తెలంగాణ రాబోయే 20 ఏళ్లలో దేశాన్ని ఏ ఒక్క జాతీయ లేదా ప్రాంతీయ పార్టీ పాలించదని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. భవిష్యత్తు ప్రాంతీయ, లౌకిక పార్టీలదేనన్నారు. హైదరాబాద్‌లో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ. ఢిల్లీ రాజకీయాల్లో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. తదుపరి కేంద్ర ప్రభుత్వం ప్రగతిశీల శక్తుల కూటమి ద్వారా ఏర్పడే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు.

# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ శాసన సభ్యులు శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ వైఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మాజీ శాసన సభ్యులు శ్రీ శ్రీ గంగుల బ్రిజేంద్ర రెడ్డి (నాని) శిరివెళ్ళ మండలం, మహాదేవపురం గ్రామంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిలిపివేయాలని రాష్ట్ర గవర్నర్ గారికి ఆ గ్రామ ప్రజల నుండి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.
ఈ సందర్భంగా గంగుల నాని మాట్లాడుతూ పేదలకు అందుబాటులో ఉండే ఉచిత విద్యా మరియు వైద్యం నిలిపివేసి నీటిలో మునిగిపోయే రాజధానిని సింగపూర్ లాగా చేస్తాను అని చెప్పడం చాలా హాస్యాస్పదం. జగన్ మోహన్ రెడ్డి గారు 2500 మెడికల్ సీట్లు పేద విద్యార్థులు ఉచితంగా ఇస్తే ఇప్పుడు చంద్రబాబు నాయుడు మెడికల్ సీట్లు మరియు కాలేజీలు మొత్తం ప్రైవేటీకరణం చేయడం చాలా భాదకరం. మెంత తుఫాన్ వల్ల నష్ట పోయిన రైతుల పంటలకు నష్టపరిహారం ఇప్పటి వరకు లేదు నష్ట పోయిన రైతుల పంటనష్టం గురించి ఏదైన అడిగితే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తాను అని అబద్దపు హామీలు ఇస్తున్నారు. ఈ కూటమి ప్రభుత్వం ఇదేవిధంగా చేస్తే రాబోయే రోజుల్లో ప్రజలే మీకు బుద్ది చెప్తారు అని హెచ్చరించారు.

# భారతరత్న ఉక్కుమనిషి



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

భారతరత్న ఉక్కుమనిషి భారత తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని బాలాజీ నగర్ లో విశ్వశాంతి హై స్కూల్ లో ఉపాధ్యాయ బృందం విద్యార్థి బృందంతో కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకి జై సర్దార్ వల్లభాయ్ పటేల్ కి జై భారత్ వందేమాతరం అంటూ నినాదాలతో దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచి జాతీయ సమైక్యత ప్రతిజ్ఞ చేసి సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనమైన నివాళి అర్పించారు ఈ సందర్భంగా అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం దేశపు తొలి ఉప ప్రధానిగా హోం శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి 550 కన్నా ఎక్కువగా ఉన్న రాజరికపు స్వదేశీ సంస్థానాలను చెక్కుచెదరని సంకల్పంతో దౌత్య నీతితో దీర్ఘ దృష్టితో ఉక్కు సంకల్పంతో విలీనం చేసిన సమైక్య భారత అవని ఆవిష్కరించిన ఐక్యత మూర్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ వారి ధైర్య సాహసాలు నాయకత్వ లక్షణాలు అంకితభావం క్రమశిక్షణ దేశభక్తి నిలువెత్తు రూపం సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత సమగ్రతే గొప్పదని చాటి చెప్పిన వారి అసంచల దేశభక్తి విద్యార్థులకు యువతకు దేశ ప్రజలకు స్ఫూర్తిదాయకం వారు స్వాతంత్ర పోరాటంలో గాంధీజీతో కలిసి చేసిన ఉద్యమాలు మరియు స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపిన మహా నేత ఉప ప్రధానిగా కేవలం రెండున్నర సంవత్సరాలలో సమర్థ పాలకులుగా భారతీయుల గుండెలలో చిరస్మయుడుగా నిలిచిపోయారు వారి జయంతిని పురస్కరించుకొని జాతీయ ఐక్యత దినోత్సవం గా రాష్ట్రీయ ఏకతా దివాసుగా జరుపుకుంటూ భారతీయులలో యువకులలో ఐక్యత భావాన్ని దేశభక్తిని స్ఫూర్తిగా పొందేందుకు కార్యక్రమాలు చేస్తున్నారు

# రహదారి నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించండి..జిల్లా జడ్జి అమ్మన్న రాజా

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా జడ్జి అమ్మన్న రాజా పేర్కొన్నారు.
ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా.. ప్రజలకు డ్రగ్స్, పొగాకు ఉత్పత్తులపై, ట్రాఫిక్ నిబంధనలపై న్యాయశాఖ, పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జిల్లా జడ్జి అమ్మన్న రాజా, సీనియర్ సివిల్ జడ్జి శైలజ, జె ఎఫ్ సి ఎం భాస్కర్, డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. జిల్లా జడ్జి అమ్మన్న రాజా మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు డ్రగ్స్ పై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. డ్రగ్స్, పొగాకు, గుట్కా వంటి వ్యసనాలకు యువత బానిస కారాదని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, టౌన్ సిఐ యుగంధర్, పోలీస్ సిబ్బంది,

# కడపజిల్లా అట్లూరు మండలం చిన్నరాచపల్లె గ్రామంలో విషాదం

## ట్రాక్టరు బోల్తా పవర్ ట్రిల్లర్ క్రింద పడి అక్కడికక్కడే వ్యక్తి మృతి

**బద్వేల్ లో ఉదయం ప్రతినిధి**



బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం కుమ్మరివారిపల్లి గ్రామానికి చెందిన దగ్గుల అంజిరెడ్డి(55) గా గుర్తింపు శుక్రవారం ఈ ప్రమాదం జరిగిందివరి మడిలో దున్నుతుండగా ట్రాక్టర్ ఇరుక్కుపోవడంతో బయటకు తీసే క్రమంలో వెనక్కి బోల్తా ట్రాక్టర్ నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న అంజిరెడ్డి
కన్నీరు మున్నీరుగా రోదిస్తున్న కుటుంబ సభ్యులు గ్రామంలో అలముకున్న విషాదఛాయలు

# చిత్తూరు జిల్లా జాయింట్ కమిషనర్ రవీంద్ర నాథ్ రెడ్డి ను వెంటనే సస్పెండ్ చేయాలి

నల్ల బ్యాడ్జీలతో మూడవ రోజు నంద్యాల వాణిజ్య పన్నుల కార్యాలయంలో నిరసన

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



చిత్తూరు జిల్లా వాణిజ్య పన్నుల శాఖ సబ్‌డివిజనల్ జాయింట్ కమిషనర్ రవీంద్రనాథ్‌రెడ్డి కుల వివక్షతో ఉద్యోగులను అవమానించిన ఘటనపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ ఇచ్చిన మూడు రోజులు నిరసన కార్యక్రమాల భాగంగా మూడవ రోజు ప్రభుత్వ ఉద్యోగులు నిరసన కార్యక్రమం చేపట్టారు. బుధవారం భోజన విరామ సమయంలో వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు కె. నాగేంద్రప్ప, కోశాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ %-% రవీంద్రనాథ్‌రెడ్డి తన వద్ద పనిచేసే సబ్‌ఆర్డినేట్లు ఏ. లవ్‌కుమార్, కే. భరత్‌లను కులం పేరుతో దూషించడం, చెప్పులు బయట పెట్టి లోపలికి రావాలని ఆదేశించడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని ఆగ్రహించారు. ఇలాంటి అవమానకర ప్రవర్తన చేసిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కోశాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ %-% ప్రభుత్వం వెంటనే స్పందించి రవీంద్రనాథ్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని, ఉన్నతాధికార హోదాలో కూర్చున్న వ్యక్తి ప్రజల సమస్యలు తెలుసుకుని ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి కానీ ఇలా పెద్ద హోదాలో ఉండి ఉద్యోగులను కించపరచడం, కులాలను ఎత్తి చూపడం సభ్య సమాజంలో ఇటువంటివి సరియైనవి కాదని, ఇటువంటి అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవడం తప్ప ప్రజలకు సేవ చేయడంలో విఫలం అవుతారని, ఉన్నత హోదాలో ఉండి ఇలా కుల వివక్ష చూపించడం సిగ్గుచేటు చర్య అని ధ్వజమెత్తారు. ఆందోళన కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు ఆర్. విజయలక్ష్మి, రిజ్వానా పర్వీన్, నగర కోశాధికారి వెంకట చక్రధర్, ఉపాధ్యక్షులు యేసురత్నం, బుల్లెట్ భాష, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. ప్రభావతి, ఏపీ సిటీ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దశరథ రామిరెడ్డి, ఏపీ సిటీ ఎన్‌జిఓ అధ్యక్షుడు కమలాకర్, ఎస్‌సి, ఎస్టి ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జ్యోతి, కార్యక్రమంలో గ్రామీణ నీటి పారుదల శాఖ ఉద్యోగులు మోహన లక్ష్మీ, నాగమణి, గాయత్రి, సునీత, చీను నాయక్, నిర్మల, సుబ్బరత్నమ్మ, సురేంద్ర, పుల్లయ్య, మోహన్, ఉదయ్, సుమన్, దీప, బల్వీర్, రాఘవేంద్ర, బాలరాజు, యశోద, కాశయ్య, రాముడు, సుబ్రమణ్యం, సంఘం ఉపాధ్యక్షురాలు రిజ్వానా పర్వీన్, విజయలక్ష్మి, నగర కోశాధికారి వెంకట చక్రధర్, ఉపాధ్యక్షులు యేసురత్నం, బుల్లెట్ భాష, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నంద్యాల జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీమతి ఆర్. ప్రభావతి, ఏపీ సిటీ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దశరథ రామిరెడ్డి, ఏపీ సిటీ ఎన్‌జిఓ అధ్యక్షుడు కమలాకర్, ఎస్‌సి, ఎస్టి ఉమ్మడి జిల్లా అధ్యక్షురాలు నిర్మల జ్యోతి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామీణ నీటి పారుదల శాఖ ఉద్యోగులు మోహన లక్ష్మీ, నాగమణి, గాయత్రి, సునీత, చీను నాయక్, నిర్మల, వాణిజ్య పన్నుల శాఖ ఉద్యోగులు సుబ్బరత్నమ్మ, సురేంద్ర, పుల్లయ్య, మోహన్, ఉదయ్, సుమన్, దీప, బల్వీర్, రాఘవేంద్ర, బాలరాజు, యశోద, కాశయ్య, రాముడు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతికి నివాళి

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**

శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ప్రధమ హోం శాఖ మంత్రి, ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా స్థానిక కళారాధన,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కళారాధన, లయన్స్ క్లబ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కళారాధన ప్రధాన కార్యదర్శి,జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ సర్దార్ పటేల్ స్వాతంత్ర్యం తర్వాత 500 కు పైగా స్వతంత్ర సంస్థానాలను, నైజాం ప్రాంతాన్ని భారతదేశంలో విలీనం చేసి దేశాన్ని పటిష్టపరిచిన మహోన్నతుడని కొనియాడారు. బార్డోలి సత్యాగ్రహానికి నాయకత్వం వహించి, మహాత్మా గాంధీ ముఖ్య అనుచరుడిగా దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర వహించిన మహనీయుడు అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సర్దార్ పటేల్ స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే సంకల్పంతో సర్దార్ సరోవర్ ప్రాజెక్టు సమీపంలో సర్దార్ పటేల్ భారీ విగ్రహాన్ని సమైక్యతకు ప్రతీకగా నిర్మించి సర్దార్ వల్లభాయ్ పటేల్ జ్ఞాపకాలు చిరస్మరణీయం చేశారన్నారు.

ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం.పీ.వి. రమణయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కళారాధన కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, దివ్యాంగుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు రంగస్వామి,లయన్స్ క్లబ్ సభ్యులు రామయ్య, వెంకటరమణ, కార్యాలయ కార్యదర్శి మధు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో సమాజంలో మంచి గుర్తింపు: కోట్ల సుజాతమ్మ

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



చదువుతో సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ తెలియజేశారు. శుక్రవారం నాడు బేతంచర్ల పట్టణంలోని బనగానపల్లె రహదారిలో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో మంచి భవిష్యత్తు ఉంటుందని బాగా చదివి అటు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అభేదా, ఉపాధ్యాయులు, టి.డి.పి నాయకులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

**రాయచోటి, అక్టోబర్ 31:(ఉదయం ప్రతినిధి)**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా.. "ఏక్తా దివస్" కార్యక్రమం లో భాగంగా రాయచోటి పట్టణంలోని శివాలయం సర్కిల్ నుండి నేతాజీ సర్కిల్ (బంగ్లా) వరకు" ఐక్యత కోసం పరుగు"ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శుక్రవారం ఐక్యత కోసం పరుగు ర్యాలీ ని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గారు, జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ లోజిల్లా అధికారులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూసర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి జరుపుకుంటున్నామని చరిత్రలో ఈరోజు కీలకమైన దినముగా మనందరం గుర్తుంచుకోవాలని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రానికి ముందు స్వాతంత్రానికి తర్వాత మన దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకొని, ఆయన నడిచిన బాటలో మనమందరం నడవాలని ప్రజలకు సూచించారు. స్వాతంత్రం తరువాత మన దేశంలో ఉన్న దాదాపు 560 పైగా ఉన్న సంస్థానాలను ఒకటిగా చేసి భారతదేశాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. అప్పుడు ఉన్నటువంటి సంస్థానాన్ని అన్నింటినీ ఎంతో క్లిష్టమైన హైదరాబాద్ సంస్థానాన్ని ఆపరేషన్ పోలో ద్వారా భారతదేశంలో విలీనం చేసేందుకుఆయన చేసిన కృషి మరువలేనిదని తెలిపారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ అనే దిశగా భారతదేశంలో స్టీల్ ఫ్రేమ్ గా పిలవబడే భారత సివిల్ సర్వీసెస్ దేశ నిర్మాణంలో మరియు పరిపాలనలో ముఖ్యపాత్ర పోషించగలుగుతున్నాయి. అంటే అది సర్దార్ పటేల్ వల్లనే సాధ్యమైందని తెలిపారు. 2014 నుండి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వివిధ రకాల కార్యక్రమాలను అక్టోబర్ 31న నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తితో మనందరం ముందుకు సాగాలని అన్నారు. ఇలాంటి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ..సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రాయచోటి నందు ఐక్యత కోసం పరుగు" మనమంతా కలిసి జరుపుకోవడం అభినందించదగ్గ విషయమని,సర్దార్ వల్లభాయ్ పటేల్ సమైక్య భారత్‌కు దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారు. వివిధ సంస్థానాలు, రాష్ట్రాలు, వివిధ కులాలు, మతాలను భారతదేశంలో ఐక్యత అయ్యేందుకు కృషి చేశారని,స్వాతంత్ర్యం వచ్చాక భారతదేశానికి మొట్టమొదటి ఉప ప్రధాన మంత్రిగా, హోంమంత్రిగా సేవలందించిన దేశ రక్షణ, సమగ్రత కోసం ఎంతో కృషి చేశారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని మనందరం ఐక్యత గా ముందుకు సాగాల్సిన అవసరం తెలిపారు.

ఈ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాల వేశారు. దేశ ఐక్యత సమగ్రత మరియు భద్రతను కాపాడటానికి "ఏక్తా దివస్" ప్రతిజ్ఞ ను అందరూ చేశారు. అనంతరం పరుగు పందెంలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్, అదనపు ఎస్పీ (పరిపాలన) యం. వెంకటాద్రి గారు, ఆర్డీవో ఏ. శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ జి. రవికుమారఏఆర్ డీఎస్పీ యం. శ్రీనివాసులు , తహసీల్దార్ పి. నరసింహ కుమార్ ఎన్. సి సి, స్కౌట్ విద్యార్థులు, జూనియర్ కళాశాల, పాఠశాల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు , ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం సర్దార్ పటేల్ ఆదర్శాలను గుర్తుంచుకొని మనమంతా ముందుకు సాగాలని డి ఆర్ ఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. శుక్రవారంజిల్లా కలెక్టరేట్లో పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలోసర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మధుసూదన్ రావు

మాట్లాడుతూసర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్రానికి ముందు మరియు స్వాతంత్రానికి తర్వాత మన దేశానికి చేసిన సేవలను గుర్తుంచుకొని, ఆయన నడిచిన బాటలో మనమందరం నడవాలని సూచించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు మొట్టమొదటి ఉప ప్రధాని, హోం మంత్రి గా పనిచేశారని,మన దేశంలో సంస్థానాలను ఒకటిగా చేసి భారతదేశాన్ని నిర్మించడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. నిజాం పరిపాలనలో హైదరాబాద్ ను పాకిస్థాన్ లో కలపాలని చూసారని అలాంటి సమయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రముగా ఏర్పాటు చేసి తర్వాత మన ఆంధ్ర రాష్ట్రంలో కలిపేందుకు కృషి చేశారని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవాన్ని ఐక్యత దినోత్సవం గా కూడా జరుపు కుంటున్నామని వారికి గుర్తుగా గుజరాత్ లో అతిపెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం "ఏక్తా దివస్" ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం అధికారి నాగభూషణం, జిల్లా కలెక్టరేట్ ఏవో నాగభూషణం, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 15 రోజుల్లోగా పందులను పట్టణం నుండి తరలించండి : కమిషనర్

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



15 రోజుల్లోగా బేతంచర్ల పట్టణంలో బహిరంగంగా తిరుగుతున్న పందులను తరలించాలని బేతంచెర్ల నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ పందుల యజమానులకు సూచించారు. శుక్రవారం నాడు పందుల యజమానులతో సమావేశాన్ని నిర్వహించి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పందులు విరివిగా తిరుగుతూ ప్రజా సౌకర్యాన్ని ఇబ్బంది కలిగిస్తూ వాహనాలకు అడ్డుగా వస్తూ వారి అంగవైకల్యానికి కారణం అవుతున్నాయని అదేవిధంగా రైతుల పంటలు నాశనం చేస్తున్నాయని తెలియజేశారు. 15 రోజులలోగా తరలించని యెడల పందుల యజమానులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని వారిని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ సువర్ణ లక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మల్లికార్జున, సానిటరీ ఇన్స్పెక్టర్ మధు కుమార్, రమణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్న కళారాధన, లయన్స్ క్లబ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రతినిధులు.

# నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ కేసుల ఆదారంగా సమీక్ష సమావేశం ఏర్పాటు ...

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**




నంద్యాల జిల్లాలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ సునీల్ షోరాణ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ కొరకు తీసుకోవలసిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించడం జరిగింది. ఈ సమావేశం నందు పెండింగ్ కేసులు వాటి స్థితిగతులను క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ సీసీటీఎన్ఎస్ నందు అప్లోడ్ చేసిన వాటి ఆధారంగా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు మరియు పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి , నేరాల నియంత్రణతో పాటు నేరస్థులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. పోలీసు స్టేషన్లలో నమోదయ్యే కేసుల వివరాలను ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా సిసి టిఎన్ఎస్ లో ఎప్పటికప్పుడుపొందుపర్చాలన్నారు. అన్ని వివరాలు నమోదు చేయడం వల్ల కేసులు, వ్యక్తుల పూర్తి సమాచారం తెలుస్తుందని అది అందరికీ ఉపయోగపడేలా దోహదం చేస్తుందన్నారు. గ్రేవ్ కేసులు, యు ఐ కేసులు, పిటి కేసులు , మర్డర్ , సైబర్ క్రైమ్ కేసులు, పోక్సో కేసులు , మిస్సింగ్ కేసులు, ఎస్సీ ఎస్టీ కేసులపై ఆరా తీస్తూ వాటి దర్యాప్తు పురోగతిపై ప్రత్యక దృష్టి ఉంచాలని నేరం చేసిన వారికి శిక్ష పడేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. మిస్సింగ్ కేసులు, అన్ ఐడెంటిఫైడ్ డెత్ బాడీ కేసులో క్రిమినల్ ఇంటిలిజెన్స్ సిస్టం సి ఐ ఎస్అప్లికేషన్ లో ఎప్పటికప్పుడు చెక్ చేసుకుని కేసులలో పురోగతి సాధించాలి. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలి ఎన్ డి పి ఎస్ మరియు ఫోక్సో కేసులలో నిందితులపై నిఘా ఉంచాలి. రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవలసిన చర్యలు అనగా హెచ్చరిక బోర్డ్ లు,క్యాట్ ఐస్,రోడ్డు బోర్డర్ లైన్స మొదలగు వాటిని ఏర్పాటు చేస్తూ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వీటికి అధికారులు ఆదిక ప్రాధాన్యత ఇవ్వాలని దిశ నిర్దేశం చేశారు. జిల్లా బోర్డర్ మరియు టోల్ గేట్ లలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తు గంజాయి,అక్రమమద్యం, పిడిఎస్ రైస్ ఇతర నిషేదితమైనవి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలి.

ఎన్ఫోర్స్‌మెంట్ పై ప్రత్యక దృష్టి ఉంచాలని, ప్రతిరోజు విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహిస్తూ గంజాయి,మద్యం పిడిఎస్ రైస్ అక్రమ రవాణా జరగకుండా నిరోధించాలని, మరియు భాహిరంగ మద్యపానం,డ్రంక్ అండ్ డ్రైవ్ ,మైనర్ డ్రైవింగ్ పై చర్యలు తీసుకోవాలి. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై నిఘా ఉంచి తగిన చర్యలు తీసుకోవాలి.


ఈ కార్యాక్రమం నందు జిల్లా ఎస్పీ తో పాటు ఎ.ఎస్.పిఎం. జావళి ఐపీఎస్అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



**భారత హాకీ శతాబ్ది ఉత్సవాల వివరాలు తెలియజేస్తున్న హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు చాణక్య రాజు. చిత్రంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల హాకీ సంయుక్త కార్యదర్శి దివాకర్, ఉపాధ్యక్షులు స్టీఫెన్, కోచ్ శ్రావణ్.**

# ఏపీ ఎస్ బి సి ఎల్, ఐ ఎం ఎఫ్ ఎల్ డిపోను తనిఖీ చేసిన జెసి

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ శుక్రవారం నంద్యాల పట్టణంలోని ఏపీ ఎస్ బి సి ఎల్ మరియు ఐ ఎం ఎఫ్ ఎల్ డిపోను తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్... డిపోలో ఉన్న ఐ ఎం ఎఫ్ ఎల్ మరియు బీర్ స్టాక్ యొక్క ప్లాట్లను క్షుణ్ణంగా పరిశీలించి స్టాక్ యొక్క ఓపెనింగ్ బ్యాలెన్స్ చెక్ చేయడం జరిగింది. డిపో లో ఉన్న రికార్డులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే డిపో సేల్స్, ఏపీ సురక్ష యాప్, గురించి డిపో మేనేజర్ నాగేష్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపో పరిసరాలను కలియతిరిగి ఐ ఎం ఎల్ మరియు బీర్ లోడింగ్ అన్ లోడింగ్ కేసులకు సంబంధించి అక్కడి సిబ్బందికి పలు అంశాలు తెలియజేసి దిశా నిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఎక్సైజ్ సిబ్బంది, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ మండలం బత్తులూరు సమీపంలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. కడప నుంచి కర్నూలుకు కారులో వెళ్తుండగా డివైడర్‌ను ఢీకొన్నారు. కారులో ప్రయాణిస్తున్న రమణారెడ్డి మృతి చెందాడు. వినయ్‌కి గాయాలయ్యాయి. వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి రూరల్ ఎస్సై వరప్రసాద్ చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. మరన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# కల్తీ మద్యానికి చెక్ పెట్టేందుకే 'ఏపీ ఎక్సైజ్ సురక్ష' యాప్

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



కల్తీ మద్యానికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ను తీసుకువచ్చిందని ఆళ్లగడ్డ ఎక్సైజ్ సిఐ వై విజయకుమార్ తెలిపారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలో ని ఎక్సేంజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కల్తిమద్యం నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఇందులో భాగంగానే ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకువచ్చిందన్నారు. యాప్ డౌన్లోడ్ చేసుకొని ఎవరైనా మద్యం వివరాలు తెలుసుకోవచ్చున్నారు. మద్యం ఎక్కడ తయారు చేశారు? పరిమాణం ఎంత? ధర ఎంత? కంపెనీ పేరు,ఏ మద్యం దుకాణంలో విక్రయించారు అని వివరాలు తెలుసుకోవచ్చని తెలియజేశారు. అదేవిధంగా మద్యం దుకాణదారులు కూడా ప్రతి మద్యం బాటిల్ ను స్కాన్ చేసి విక్రయించాలని చెప్పారు. బెల్ట్ షాపుల నిర్మూలన దిశగా ఎక్సైజ్ అధికారులు అన్ని చర్యలు చేపట్టారని తెలిపారు. మద్యం దుకాణాల్లో నకిలీ మద్యం విక్రయిస్తున్నట్లు రుజువైతే సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎక్కడైనా కల్తిమద్యం విక్ర హించినట్లు, సారా తయారు చేస్తున్నట్లు, డ్రగ్స్, గంజాయి తదితర నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే 9440902587 నెంబర్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల నకిలీ మద్యం ఉదంతాలు వెలుగులోకి వచ్చినందున ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా సీఐ విజయ్ కుమార్ తెలియజేశారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం



# హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులకు న్యాయం చేస్తాం

### బాధితులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్**



దొర్నిపాడు మండలంలో "హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్" పేరుతో పనిచేసిన సంస్థ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులతో కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, "హెల్త్ అండ్ వెల్త్" అనే సంస్థ "వర్క్ ఫ్రమ్ హోమ్" పేరుతో ఉద్యోగాలివ్వాలన్న నెపంతో సుమారు 850 మంది బాధితుల నుండి ఒక్కొక్కరి వద్ద 3.6 లక్షల రూపాయలు వసూలు చేసిందని తెలిపారు. ఒక్కొక్కరు నెలకు అరగంట పని చేస్తే రూ.40 వేల జీతం ఇస్తామని చెప్పి చాలామందిని నమ్మబలికారని చెప్పారు. దీంతో బాధితులు ఇంట్లోని బంగారం, ఇళ్లు, ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సంస్థ నిర్వాహకులకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. ఈనెల జీతాలు ఇవ్వకపోవడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారని వివరించారు. బాధితులు ఇప్పటివరకు సంస్థ నుండి ఎటువంటి అగ్రిమెంట్ లేదా లిఖిత పూర్వక ఒప్పందం తీసుకోలేదని.... వారు అందించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని పోలీసులు డాక్యుమెంటేషన్, దర్యాప్తు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. బాధితులు జిల్లా యంత్రాంగానికి సహకరిస్తే త్వరితగతిన న్యాయం చేస్తామన్నారు. అలాగే, పోలీస్ శాఖ ఇప్పటికే హెల్త్ అండ్ వెల్త్ సంస్థ బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియలో ఉందని, వీటి ద్వారా డబ్బు ప్రవాహంపై లోతైన విచారణ జరపనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుంచి మూడు నెలల సమయం పడుతుందని, ఆ తర్వాత కోర్టు ద్వారా చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేస్తామన్నారు. బాధితులు ఎటువంటి ధర్నాలు, గందరగోళాలు చేయకుండా అధికార యంత్రాంగానికి సహకరించాలి" అని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ, హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఈనెల 14వ తేదీన అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు అయిన అనంతరం చట్టపరమైన అన్ని ప్రక్రియలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత వివరాలు, సాక్ష్యాలు, బ్యాంక్ రసీదులు వంటి సమాచారాన్ని పోలీసు శాఖకు అందిస్తే, విచారణ మరింత సులభతరం అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఇప్పటికే సంస్థ నిర్వాహకుల బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను గుర్తించే ప్రక్రియలో ఉందని తెలిపారు. అవసరమైన ఆధారాలు సేకరించిన తర్వాత, ఆస్తులను సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం, తద్వారా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం," అని ఎస్పీ స్పష్టం చేశారు. కేసు చట్టపరమైన దశల్లోకి వెళ్ళిన తర్వాత మొత్తం ప్రక్రియ పూర్తవ్వడానికి రెండు నుండి మూడు నెలల సమయం పట్టవచ్చని తెలిపారు. బాధితులు ఎటువంటి ఆందోళన గానీ, అశాంతి గానీ చెందకుండా పోలీస్ యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తే, తప్పకుండా త్వరితగతిన న్యాయం జరిగేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## నూతన బీసీ బాలిక వసతి గృహం ఏర్పాటు చేయాలి పత్తికొండ

**కర్నూలు జిల్లా (ఉదయం న్యూస్ )**



శుక్రవారం:- అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పత్తికొండలో ఉన్నటువంటి బీసీ బాలికల వసతిగృహాన్ని సందర్శించడం జరిగింది హాస్టల్లో విద్యార్థులు వర్షం వచ్చినప్పుడు హాస్టల్ పైనుంచి నీళ్లు కారుతుందని అదేవిధంగా కాంపౌండ్ వాల్ లేక నైట్ టైం లో డ్రింకర్స్ ఎక్కువగా వస్తున్నారని అంతేకాకుండా అక్కడ ఉన్నటువంటి ప్రజలు మలమూత్ర విసర్జన కూడా అక్కడే వస్తున్నారని విద్యార్థులు తెలియజేశారు దీనివలన చాలా ఇబ్బంది జరుగుతుందని అదేవిధంగా కాలేజీ విద్యార్థులకు స్కూల్ విద్యార్థులకు ఒకటే హాస్టల్ ఉండడం వలన విద్యార్థులకు పడుకోవడానికి స్థలం చాలడం లేదని చెప్పారు చాలా ఇబ్బందిగా ఉంటుందని తెలియజేశారు కాబట్టి వెంటనే అధికారులు స్పందించి ప్రస్తుతం ఉన్నటువంటి బీసీ హాస్టల్ కాంపౌండ్ వాల్ నిర్మించి అదే విధంగా నూతన బీసీ గర్ల్స్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ గా డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో
లి ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ జూనియర్ కళాశాల సెక్రటరీ రంగస్వామి అధ్యక్షులు బాబు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి

**వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆ మహనీయుల చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.

పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు.. మరియు హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరదలపై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష. హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండ సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







**కర్నూలు జిల్లా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ నూరూల్ కమర్ గారిని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిసిన పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరిగింది.**

## శ్రామిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటియుసి నిరంతర పోరాటం..



**ఉదయం న్యూస్ :దేవనకొండ అక్టోబర్ 31**

దేశ స్వాతంత్ర పోరాటంలో కార్మిక వర్గాన్ని చైతన్యం చేసి అగ్ర భాగాన నిలబడి బ్రిటిష్ వారిని తరిమికొట్టడంలో కీలక పోరాట భూమిక పోషించిన మొట్టమొదటి భారతదేశ కార్మిక సంఘం ఏఐటియుసి మాత్రమే నని ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎమ్.నరసరావు, హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు డి. గోపాల్ లు పేర్కొన్నారు. శుక్రవారం దేవనకొండ క్రాస్ రోడ్ టర్నింగ్ నందు గల హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయం ముందు ఏఐటియుసి 106వ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఏఐటీయూసీ కార్మిక సంఘం 1920 అక్టోబర్ 31న బొంబాయి నగరంలో ఆవిర్భవించిందన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల కోసం నిరంతర ఉద్యమాలు సాగిస్తుందని తెలిపారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులు హరించేలా నాలుగు లేబర్ కోడ్లను తీసుకు వచ్చిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలన్నారు. ఇప్పుడు 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటుదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలి, ఆటో యూనియన్ నాయకులు గంగన్న, నాగరాజు, రమేష్, వెంకటేష్, రవి, శేఖన్న, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రూపారాంపేట శివాలయం సందర్శించిన బద్వేలు టిడిపి ఇన్చార్జ్ రితేష్ రెడ్డి దంపతులు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ మున్సిపాలిటీలోని మడకలవారి పల్లిలో వెలసియున్న రూపారాంపేట శివానంద స్వామి వారిని బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి ఆయన సతీమణి లీలా కైవల్యా రెడ్డితో కలిసి సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి రోడ్డు కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ కే రంతు , బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగల్ రెడ్డి ఆలయ చైర్మన్ శంకర్ రెడ్డి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ముందు చూపుతోనే తుఫాన్ ప్రభావం ను అరికట్టిన సీఎం చంద్రబాబు




**ఉదయం న్యూస్ చాగలమర్రి**

రాష్ట్రంలో గత మూడు రోజుల కిందట వచ్చిన మొంథా తఫాన్ నష్ట తీవ్రతను సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపుతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి రాష్ట్ర భవిష్యత్తు, ప్రజల మీద ఉన్న బాధ్యతతో ఆయనతోపాటు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ మంత్రి నారా లోకేష్ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రభుత్వ యంత్రాంగం, మండల, గ్రామ స్థాయి నాయకులను అప్రమత్తం చేసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలబడేలా చర్యలు తీసుకోవడం చాలా గొప్ప విషయం. అలాగే ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నియోజకవర్గం లో మొక్కజొన్న రైతులు తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన వారందరికీ ప్రభుత్వం నుండి సహాయం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి దృష్టికి రైతుల సమస్యలను తీసుకెళ్లి ఆయన నుండి హామీ తీసుకోవడం జరిగింది. ఆళ్లగడ్డ నియోజకవర్గం లో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో యువ నాయకుడు జగత్ విద్యాత్ రెడ్డి గారు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నియోజకవర్గస్థాయిలో అధికారులను, నాయకులను అప్రమత్తం చేసి ప్రజలకు అండగా నిలవడం హర్షించదగ్గ విషయం అని నంద్యాల పార్లమెంట్ బీసీ సెల్ స్పోకెన్ పర్సన్ సల్లా నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహుడు, టైలర్ భాష,భసీర్, బాల దస్తగిరి, పీరయ్య, కసినేని ఓబులేసు, వెంకటయ్య, కింగ్ హుస్సేన్, సుద్దపల్లె వలి, దస్తగిరి, మోహన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## స్వాతంత్ర్య సమరయోధుడు, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు చిరస్మరణీయం:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఘనంగా 150వ, జయంతి జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు..
పలు సేవా కార్యక్రమాలు చేపట్టిన
జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు.

భారత స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ, జయంతి వేడుకలు, జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు ఆధ్వర్యంలో.. నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ.

మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని అయన అన్నారు. పటేల్ 1875, అక్టోబరు 31న, గుజరాత్‌లోని నాడియార్‌లో జన్మించారు. ఈయన ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు. ఇంగ్లాండులో బారిష్టరు పట్టా పుచ్చుకొని స్వదేశానికి తిరిగివచ్చి దేశంలో జరుగుతున్న జాతీయోద్యమానికి ఆకర్షితుడై బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా మహాత్మాగాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న స్వాతంత్ర్యోద్యమంలో పాలు పంచుకున్నాడు. బార్డోలిలో జరిగిన సత్యాగ్రహానికి నాయకత్వం వహించి విజయవంతం చేయడమే కాకుండా తాను దేశప్రజల దృష్టిని ఆకర్షించాడు. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా దేశప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టాడు. 1931లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభకు అధ్యక్షత వహించాడు. భారత రాజ్యాంగం రచనలో ప్రముఖ పాత్ర వహించాడు. రాజ్యాంగ రచనలో అతిముఖ్యమైన ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్‌గా వ్యవహరించాడు. అనేక దేశ సమస్యలను తనదైన పద్ధతి తో పరిష్కరించి 1950 డిసెంబరు 15 న మరణించాడు. మరణించిన 4 దశాబ్దాల అనంతరం 1991లో భారత ప్రభుత్వం భారతరత్న బిరుదాన్ని ఇచ్చి గౌరవించింది. మన దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను అనుక్షణం స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని.

## గౌతమ్ విద్యానికేతన్ స్కూల్ పై విద్యార్థి సంఘాల ఫిర్యాదు మేరకు విచారణ చేసిన ఎంఈఓ

**సరైన అనుమతులు లేని గౌతమ్ విద్యానికేతన్ పాఠశాలను సీజ్ చేయాలి**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్**





ప్రతినిధి సరైన అనుమతులు లేని పాఠశాల పై విచారణ జరపండి అని విద్యార్థి సంఘాలు డీఈఓ గారికి ఫిర్యాదు చేయగా వారు విచారణ అధికారిగా గూడూరు ఎంఈఓను వేయడం జరిగింది ఆమె ఈరోజు విచారణ చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్రకార్యదర్శి ఆప్రిది ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ ఏపీఎస్యు జిల్లా కార్యదర్శి విష్ణు మాట్లాడుతూ గూడూరు మండలం కే నాగలాపురం గ్రామంలో ఉన్నటువంటి గౌతమ్ విద్యానికేతన్ పాఠశాలలో ఎంఈఓ ఆధ్వర్యంలో విచారణ జరగగా మేము ఫిర్యాదు చేసినటువంటి సమస్యలు ఎంఈఓ విచారించగా ఆ సమస్యలు నిజమేనని తేల్చడం జరిగింది ఆ పాఠశాలలో విద్యార్థులకు సరైన వసతులు మరియు పాఠశాలకి అనుమతులు లేకపోయినా ప్రభుత్వనియమించినటువంటి ఫీజు అధిక మొత్తంలో వసూలు చేయడం జరుగుతుంది అన్ని ఇవేకాక బుక్స్ యూనిఫామ్ అమ్ముతున్నట్లు స్పష్టంగా తేలడం జరిగింది ఇవే కాకుండా డొనేషన్ స్పెషల్ ఫీజులని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి వసూలు చేయడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు జి ప్లస్ వన్ బిల్డింగ్ ఉన్నా కూడా ఎలాంటి ఫైర్ పర్మిషన్ లేకపోవడం అంటే చాలా సిగ్గుచేటు అని అదేవిధంగా ఆ పాఠశాలలో చదువుతున్నటువంటి 400 మందికి పైగా విద్యార్థులు చదువుతూ ఉన్న విద్యార్థులు తగ్గట్టు మరుగుదొడ్లు లేకపోవడం సిగ్గుచేటు అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు,ప్రభుత్వం నియమించినటువంటి ఫీజులు నోటీస్ బోర్డు కూడా ఆయన అతికించలేదని వీటన్నిటి పైన ఎంఈఓ సమగ్ర విచారణ చేయడం జరిగింది అని వారు అన్నారు త్వరలో ఎంఈఓ గారు పై అధికారులకు నివేదిక పంపి, స్కూల్ యాజమాన్యం పై కఠిన చర్యలు తీసుకుంటామని వారు మాకు హామీ ఇవ్వడం జరిగింది.

## ఒంగోలు పట్టణ వ్యాపారుల లబోదిబో

ఒంగోలు: మొంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు ఉమ్మడి ప్రకాశం జిల్లాను అతలాకుతలం చేశాయి. అన్నదాతలతో పాటు, సామాన్యులు కూడా దెబ్బతిన్నారు. ముఖ్యంగా వీధి వ్యాపారుల అవస్థలు చెప్పలేం. ఒక్కొక్కరిదీ ఒక్కో దీనగాథగా ఉంది. చిరు వ్యాపారులను తుఫాన్ వర్షం నిలువునా ముంచింది. జిల్లా కేంద్రం ఒంగోలు నగరంలో ఊహించని విధంగా భారీఎత్తున వరద నీరు ముంచెత్తడంతో తీవ్ర నష్టం వాటిల్లింది. కిరణా సామగ్రి విక్రయదారులు, దర్జీలు, తినుబండరాలు అమ్మేవారు, మోటారు మెకానిక్‌లు ఇలా చేతివృత్తులదారులందరూ తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వారంతా విజ్ఞప్తి చేస్తున్నారు. అల్పపీడనం, అనంతరం మొంథా తుపాను ప్రభావంతో గత పది రోజులుగా కురిసిన భారీ వర్షాలతో వ్యాపారాలు అంతంతమాత్రంగా సాగాయి. వర్షాలకు జన సంచారం తగ్గి అమ్మకాలు సాగక చిరు వ్యాపారులకు పూట గడవని పరిస్థితి నెలకొంది. తొలుత ఎలాంటి వరద లేకపోవడంతో ఎప్పుడూ వచ్చే మాదిరి వరద నీరు వచ్చి పోతుందని పెద్దగా జాగ్రత్తలు తీసుకోలేదు.

## మురారి కాటన్ మిల్లు నందు సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు**

**నంద్యాల ప్రతినిధి ఉదయం న్యూస్**



పట్టణంలోని మురారి కాటన్ మిల్లు నందు సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందనినంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు తెలిపారు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సీసీఐ అధికారులు పాల్గొని పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రతిపత్తి రైతు ఉపయోగించుకొని ప్రభుత్వం వారు నిర్దేశించిన ప్రమాణాలతో పత్తిని తీసుకువచ్చి అధిక ధరలు పొందవలసిందిగా రైతులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. రైతులందరికీ ఇది ఒక వరం లాంటిదని ఆయన అన్నారు

# సహాయ,పునరావాసం తక్షణ కర్తవ్యం కావాలి !

మొంథా తుఫాన్ సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. వాగులు, వంకలు చెరువులు ఏరులయ్యాయి. వేల ఎకరాల్లో పంటలు మునిగాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరి, పత్తి, మక్కజొన్న రైతులు తీవ్రంగా నష్టపోయారు. వర్షం వచ్చినా వరదలు వచ్చినా, తుఫాన్లు వచ్చినా తొలుత నష్టపోయేది మాత్రం రైతన్నలే. ఇరు తెలుగు రాష్ట్రాల్లో రైతులు భారీగా నష్టపోయారు. పంటలు నీటమునిగాయి. వరిచేలు నీట మునిగింది. కొన్నిచోట్ల ఆరపోసిన ధాన్యం కొట్టుకు పోయింది. కోతదశకు వచ్చిన పంట నేలకొరిగింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వేల ఎకరాల వరకూ వరి పంటకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అధికారులు గుర్తించారు. నేలకు ఒరిగిన పంటను పైకి లేపి కట్టలుగా కట్టాలని అధికారులు సూచించారు. కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో పంట నేలవాలడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. అరటి పంటలు సైతం దెబ్బతిన్నాయి. ఇప్పుడు ప్రభుత్వాలు తొలుత ఆదుకోవాల్సింది రైతన్నలనే. నివేదికలతో ఆలస్యం చేయకుండా రైతులను తొలుత ఆదుకోవాలి. నీరు చేరడంతో నానిన పంటలను కొనుగోలు చేయాలి. మునిగిన పంటలకు వెంటనే పరిహారం చెల్లిచాలి. దెబ్బతిన్న రోడ్లను యుద్ధప్రాతిపదికన పూడ్చాలి. అతిభారీ వర్షాలతో వాగులు,వంకలు ఉగ్రరూపం తో ప్రవహిస్తున్నాయి. శ్రీశైలం ప్రాజెక్టు సమీపంలో, పాతాళగంగ దారిలో కొండచరియలు విరిగిపడ్డాయి. నల్లమలలోనూ చెరువులు, కుంటలు నీటితో నిండిపోయాయి. చెరువులు నిండుకుండల్లా తయారయ్యాయి. వందల గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంలో తీరం దాటిన మొంథా తీవ్ర తుపాను.. అతిభారీ వర్షాలు, బలమైన గాలులతో ఉమ్మడి నెల్లూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాల్ని ముంచేసింది. ఇటు తెలంగానలో ఖమ్మం, వరంగల్, సిద్దిపేట, కరీంనగర్ జిల్లాలను ముంచెత్తింది. ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లోనూ భారీవర్షాలతో వాగులు పొంగి ప్రవహించడంతో జనజీవనం అతలాకుతలం అయ్యింది. సముద్రం 20–30 మీటర్లు ముందు కొచ్చింది. వందల గ్రామాల్లో విద్యుత్తు స్తంభాలు నేలవాలడంతో సరఫరా స్తంభించింది. ప్రభుత్వ చర్యలతో చాలాచోట్ల పునరుద్ధరించారు. సాధారణ స్థితికి రావడానికి మరికొంత కాలం పట్టవచ్చు. తీరప్రాంత మండలాల్లో గాలుల దెబ్బకు చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. కొన్నిచోట్ల ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కోల్‌కతా–చెన్నై జాతీయరహదారిపై రాకపోకలు నిలిచాయి. ముందే ముప్పును గుర్తించి చాలామందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. నంద్యాల పట్టణం మధ్యలో ప్రవహించే కుందూనది, మద్దిలేరు, చామకాలువ కూడా ఉప్పొంగడంతో పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. శ్రీశైలం–హైదరాబాద్ మార్గంలో సున్నిపెంట దాటిన తర్వాత కొండ చరియలు విరిగిపడ్డాయి. పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో అంధకారం నెలకొంది. భారీ వృక్షాలు నేలకూలి రహదారులకు అడ్డంగా పడడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. భారీ వర్షాలకు జలాశయంలో పెద్దఎత్తున నీరు చేరడంతో విజయనగరం జిల్లా పరిధిలోని తాటిపూడి రిజర్వాయరు గేట్లు ఎత్తేశారు. ఆ నీటి ఉద్ధృతికి విశాఖ జిల్లా భీమిలి మండలంలోని గోస్తనీ నది పరీవాహక ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. గత వారం రోజుల పాటు ప్రజలను గజగజలాడించిన మొంథా తుఫాను ప్రభావం ఉపశమించడంతో, ప్రమాదం నుండి బయట పడ్డామని ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురిసాయి. తుఫాన్ ప్రభావంతో పలు జిల్లాల్లో భారీగా వర్షాలు అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. భారీ వరదలతో రోడ్లు కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయి. పలు ప్రాంతాలను వరదనీరు ముంచెత్తింది.

వరద నీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో వరంగల్, హన్మకొండ, జనగాం, యాదాద్రి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీచేసారు. ఉమ్మడి వరంగల్ జిల్లాపై మొంథా తుఫాన్ పంజా విసిరింది. భారీ వర్షాలతో వరంగల్‌లో రహదారులు నీట మునిగాయి. ఖమ్మం జిల్లాలోని కొణిజర్ల మండలం తీగల బంజర వద్ద పగిడేరు వాగు ఉధృతంగా పారడంతో 20 గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. ఇప్పుడు ప్రభుత్వాలు పునరుద్దరణ చర్యలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. రాజకీయాలు పక్కన పెట్టి క్షేత్రస్తాయిలో నష్టం అంచనాలు వేసి సహాయ, పునరావాస కార్యక్రమాలు ముమ్మరం చేయాలి. రోడ్లను మరమ్మత్తులు చేసి రాకపోకలు పునరుద్దరించాలి. పంటల నష్టాలను అంచనా వేసి రైతులకు ముందుగా తాత్కాలిక ఉపశమనం కలిగించాలి. ఇళ్లు వాకిళ్లు కొట్టుకుపోయిన వారిని గుర్తించి వారికి నిత్యావసరాలతో పాటు జీవనోపాధి కింది పరిహారం అందించాలి.

# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

**సిద్దిపేట, హన్మకొండ, ములుగులకు వర్తింపు**



హైదరాబాద్: మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్‌ఎఫ్, ÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# బీహార్‌లో రిమోట్ కంట్రోల్ పాలన

**నితీశ్‌ను ముందు పెట్టి నడుపుతున్న బిజెపి**

**ఎన్నికల ప్రచారంలో రాహుల్ విమర్శలు**



**పాట్నా:** నీతీశ్ కుమార్‌ను ఎదురుగా పెట్టి బిహార్‌లో భాజపా రిమోట్ కంట్రోల్ సర్కారును నడుపుతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భాజపా నేతృత్వంలోని కేంద్రం సామాజిక న్యాయానికి వ్యతిరేకమని విమర్శించారు. ప్రతిపక్షాలు పట్టుబట్టడం వల్లే మోదీ ప్రభుత్వం కుల గణనకు అంగీకరించిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ముజఫ్ఫర్‌పుర్‌లో నిర్వహించిన తన తొలి ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. మహారాష్ట్ర, హరియాణాల్లో ఓట్ల చోరీ జరిగిందని, బిహార్‌లోనూ ఇది పునరావృతమవుతుందని ఆరోపించారు. బిహార్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్ ద్వారా నడుస్తోందని తేజస్వీ యాదవ్ ఆరోపించారు. ఆయన వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నాను. భాజపా కేవలం నీతీశ్ కుమార్‌ను వాడుకుంటోంది. దేశసంపద కొంతమంది సంపన్నుల చేతుల్లోకి వెళ్లిపోతోంది. బిహార్ వంటి ప్రాంతాలు పేదరికంలో కూరుకుపోవడానికి ఇదే కారణం. నోట్ల రద్దు వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టంపై ప్రధాని మోదీ మౌనంగా ఉన్నారు. ఛఠ్ పూజ సందర్భంగా దిల్లీలోని యమునా నది ఘాట్ వద్ద పూజలు చేయనున్నట్లు ప్రకటించిన ఆయన.. ఆ తర్వాత అది కృత్రిమంగా నిర్మించిందని తెలుసుకుని వెనకడుగు వేశారని రాహుల్ విమర్శించారు. ఓట్ల కోసం ప్రధాని మోదీ ఎంతకైనా వెళ్తారంటూ అనుచిత

వ్యాఖ్యలు చేశారు. బిహార్ లో 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రయోజనాలు కాపాడతామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామన్నారు. రాష్ట్ర ప్రజలు తమ సామర్థ్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆధునిక నలంద విశ్వవిద్యాలయానికి కాంగ్రెస్ హయాంలోనే నాంది పడిందన్నారు. భవిష్యత్తులో అమెరికన్లు సైతం తమ ఉన్నత విద్య కోసం ఇక్కడి వస్తారని జోస్యం చెప్పారు. తాము అధికారంలోకి వస్తే రూ.500కే వంటగ్యాస్ సిలిండర్లు అందజేస్తామని ఆర్జేడీ నేత, 'మహాగఠ్‌బంధన్' సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ ప్రకటించారు. ఇటీవల కాలంలో ఎన్డీయే ప్రభుత్వం రాష్ట్రంలో తీసుకున్న అనేక ప్రజాకర్షక చర్యలు.. గతంలో తాను ఇచ్చిన హామీలకు నకలు అని విమర్శించారు.

# రహదారి నిర్మాణాల వద్ద క్యూఆర్ కోడ్

**పారదర్శకతకు పెద్దపీట వేసే యోచన**

**నిర్మాణ వ్యవహారాలపై ప్రజలు తెలుసుకునే అవకాశం**

**కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడి**



న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ప్రధాన రహదారులపై క్యూఆర్ కోడ్ స్కానర్‌లను ప్రవేశపెట్టాలని కేంద్ర రహదారులు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రతిపాదించారు. దీంతో రోడ్ల న ఇర్మాణానికి సంబంధించిన అన్ని వివరాలు తెలుసుకునే వీలు కలుగుతుందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచడానికి ఇవి ఉపయోగ పడతాయన్నారు. పౌరులు ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఆ ప్రాజెక్టు కోసం పని చేసిన కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు, నిర్మాణానికి మంజూరుచేసిన బడ్జెట్, గడువు, నిర్వహణ వంటి కీలక వివరాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. 'స్మార్ట్ రోడ్ల భద్రత' అనే అంశంపై దిల్లీలో నిర్వహించిన ఓ సమావేశంలో ప్రసంగించిన గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్లు బాగా లేకపోతే అందరూ తననే నిందిస్తారని.. మొత్తం వ్యవస్థ చేసిన తప్పునకు తాను మాత్రమే ఎందుకు తిట్లు తినాలని, సోషల్ మీడియాలో ఆరోపణలపై ఎందుకు స్పందించాలని నితిన్ గడ్కరీ చమత్కరించారు. అందుకే రోడ్లకు సంబంధించిన సమాచారమంతా ప్రజలకు బహిర్గతం చేయాలనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అప్పుడే రోడ్ల నిర్మాణంలో అవినీతికి పాల్పడే అధికారులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. రోడ్లపై క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయడం వల్ల దానిని మంజూరు చేసిన మంత్రి ఎవరు, దాని నిర్మాణం కోసం పనిచేసిన కార్యదర్శులు, కాంట్రాక్టర్లు, ఇంజినీర్లు వారి ఫోన్ నంబర్లు, ఫొటోతో సహా అన్ని వివరాలు ప్రజలకు, విలేకరులకు అందుబాటులో ఉంటాయి. ఆయా రోడ్లపై ఏదైనా సమస్య వస్తే వారు నేరుగా ఆ అధికారులనే ప్రశ్నించే అవకాశం ఉంటుందని అన్నారు. ఇది ప్రధానంగా ప్రజల్లో బాధ్యతను పెంచుతుందని, వివరాలు తెలుసుకునే వీలుంటుందని అన్నారు.

# మూసీనదికి వరదపోటు

**ఏడుగేట్లు ఎత్తి నీటి విడుదల**



నల్లగొండ: నల్లగొండ జిల్లా కేతేపల్లి మండల పరిధిలోని మూసీ నదికి వరద పోటెత్తింది. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ నుంచి మూసీకి భారీగా వరద నీరు వచ్చి చేరుకుంటుంది. ఈ నేపథ్యంలో మూసీ ప్రాజెక్టు ఏడు గేట్లను 4 అడుగుల మేర ఎత్తి దిగువకు 20 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. మూసీ ప్రాజెక్టు 3, 4, 5, 6, 8, 10, 12 క్రస్ట్ గేట్లను 4 అడుగుల మేర ఎత్తినట్లు అధికారులు తెలిపారు. గేట్లను ఎత్తడంతో దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. జూలూరు– రుద్రవెల్లిలో లెవల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో పోచంపల్లి– బీబీనగర్ మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు బీబీనగర్, భువనగిరికి వెళ్లేందుకు పెద్ద రావులపల్లి నుండి చుట్టూ తిరిగి వెళు తున్నారు. మూసీ ఉధృతితో అధికారులు ఇరు వైపులా భారీ కేడ్లు ఏర్పాటు చేశారు. అధికారులు పోలీసులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మూసీ పరివాహక ప్రాంతాల్లో సంచరించవద్దని మండల తాసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంఆర్ఐ గుత్తా వెంకట్ రెడ్డి సూచించారు.

## మున్నేరు వాగును పరిశీలించిన కలెక్టర్

ఖమ్మం: జిల్లాలో కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద మున్నేరు వరద ప్రవాహాన్ని కలెక్టర్ అనుదీప్ బుధవారం పరిశీలించారు. మున్నేరులో వరద ప్రవాహం 15 అడుగులకు చేరడంతో పునరావాస కేంద్రాల ఏర్పాట్లకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అత్యవసర సమయాల్లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 ను సంప్రదించాలని సూచించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో బుధ,గురు వారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. దీనికితోడు పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది.

## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులు

హైదరాబాద్: తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా.. మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది.. ఇక, తుఫాన్ ప్రభావంతో.. ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారి మళ్లించగా.. కోస్తా ప్రాంతాలు.

. విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దు చేశారు.. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ..

# తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

**వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు**




వరంగల్: మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్– ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు బారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం– మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు. ఖమ్మం– మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు. 'మొంథా' తుపాను వాయుగుండంగా బలహీనపడింది. గడచిన 6 గంటలుగా ఇది 12 కి.మీ వేగంతో కదులుతోంది. తెలంగాణ భూభాగంపై దీని ప్రభావం కొనసాగుతోంది. భద్రాచలానికి 50 కి.మీ, ఖమ్మం జిల్లాకు 110 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. ఒడిశాలోని మల్కన్‌గిరికి 130 కి.మీ దూరంలో ఉంది.

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి**

**అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం**






హైదరాబాద్ మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్, ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీ స ు కో వా ల న్నా ర ు . హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# పెద్ది బుచ్చిబాబుకు గురువు సలహాలు

## సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్‌పై సుక్కు దృష్టి




ఎంత పెద్ద సినిమా నిర్మించినా ప్రేక్షకులను అలరించాలన్నదే పట్టుదల. ఏ గురువు అయినా తన శిష్యుడు ఎదగాలనే చూస్తాడు. అలాంటి గురువుల్లో సుకుమార్ మొట్ట మొదట వరుసలో ఉంటాడు. ఇప్పటివరకు ఇండస్ట్రీలో సుకుమార్ శిష్యులే ఎక్కువమంది ఉన్నారు. సుకుమార్ సైతం వారంతా ఎదగాలని కోరుకుంటారు. ఇప్పుడు పెద్ది విషయంలో కూడా అదే చేస్తున్నాడు. డైరెక్టర్ సుకుమార్ వద్ద అసోసియేట్ గా పనిచేసిన బుచ్చి బాబు సానా ఉప్పెన సినిమాతో దర్శకునిగా పరిచయం అయ్యారు. ఆ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ తో కలసి సుకుమార్ రైటింగ్స్ కూడా తెరకెక్కించింది. ఆ చిత్రం ఘనవిజయం సాధించింది. ప్రస్తుతం అదే బుచ్చిబాబు సానా డైరెక్షన్ లోనే రామ్ చరణ్ హీరోగా పెద్ది తెరకెక్కుతోంది. ఈ సినిమాతోనూ సుకుమార్ కు సంబంధం ఉంది. మైత్రీ మూవీమేకర్స్ తో కలసి పెద్ది చిత్రాన్ని సుకుమార్ పంపిణీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో పెద్ది కోసం సుక్కు ఎంతో శ్రద్ధ వహిస్తున్నారని సమాచారం. పెద్ది పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ ను కూడా సుకుమార్ దగ్గరుండి చూసుకుంటూ ఉండడం విశేషంగా మారింది.సుకుమార్ తన శిష్యుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న పెద్ది సినిమాకు సూచనలు, సలహాలు ఇవ్వడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ లోనూ పాలుపంచుకోవడం విశేషంగా మారింది. బుచ్చిబాబు తొలి సినిమా ఉప్పెన కు నిర్మాణ భాగస్వామిగానే ఉన్న సుకుమార్ ఈ సారి పెద్ది కి మేకింగ్ లోనూ చేయిపెట్టడానికి కారణం ఉంది. ఎందుకంటే ఈ సినిమాలో రామ్ చరణ్ హీరో... పైగా పెద్ది సినిమా వచ్చే యేడాది రామ్ చరణ్ బర్త్ డే కానుకగా మార్చి 27న రానుంది. చెర్రీ బర్త్ డేకు వస్తోన్న పెద్ది ఫ్యాన్స్ ను విశేషంగా ఆకట్టుకోవాలనే ఉద్దేశంతోనే సుకుమార్ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ లోనూ పాలుపంచుకుంటున్నారని యూనిట్ మాట. పెద్ది సినిమాకు ఎ.ఆర్.రహమాన్ సంగీతం సమకూరుస్తున్నారు. వృద్ధి సినిమాస్' బ్యానర్ పై 'పెద్ది' చిత్రాన్ని వెంకట సతీశ్ కిలారు, ఇషాన్ సక్సేనా నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ నాయికగా నటిస్తోన్న ఈ మూవీపై ఫ్యాన్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అందువల్ల డైరెక్టర్ గా బుచ్చిబాబు సానాకు పెద్ది మంచి పేరు తీసుకు రావాలనే సుకుమార్ ఆశించి మరీ ఈ సినిమా మేకింగ్ లో ఇన్వాల్వ్ అయినట్టు సమాచారం..





గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్యాన్ ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'పై ప్రేక్షకుల్లో అంచనాలు పెంచుతున్నాయి. 'ఉప్పెన'తో సెన్సేషన్ సృష్టించిన బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే భారీ క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' టీమ్ ప్రస్తుతం శ్రీలంకలో కీలకమైన షెడ్యూల్‌లో బిజీగా ఉంది. అక్కడ రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటపై ఓ అందమైన పాటను చిత్రీకరిస్తున్నారు. ఈ పాటకు ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో, ఇది విజువల్‌గా, మ్యూజికల్‌గా గ్రాండ్ ట్రీట్‌గా మారబోతోందని ఫిల్మ్‌నగర్ టాక్. రామ్ చరణ్ కూడా ఇటీవల శ్రీలంక బయలుదేరినట్లు సమచారం.

## శ్రీలంకలో బిజీగా పెద్ది టీమ్ జాన్వీ, రామ్‌చరణ్‌పై పాట చిత్రీకరణ

ఇంతలో, శ్రీలంక లొకేషన్స్ నుంచి కొన్ని ఆసక్తికరమైన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. డైరెక్టర్ బుచ్చిబాబు సానా, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు కలిసి దిగిన ఫోటోలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆ ఫోటోల్లో ఇద్దరూ ఒక పాత రైల్వే ట్రాక్ టన్నెల్ ముందు నిలబడి ఉన్నారు. ఈ లొకేషన్ చూసి ఫ్యాన్స్‌లో ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఇది కేవలం సాంగ్ కోసం మాత్రమేనా? లేక సినిమాలో కీలకమైన యాక్షన్ లేదా ఎమోషనల్ సీక్వెన్స్‌కు సంబంధించిందా? అని ముచ్చటించుకుంటున్నారు. ఆ టన్నెల్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేకమైన భావోద్వేగ టచ్ ఇస్తుందని అంచనా. రత్నవేలు వంటి టాప్ సినిమాటోగ్రాఫర్ ఈ ప్రాజెక్ట్‌లో ఉండటంతో, విజువల్స్ నెక్స్ట్ లెవల్‌లో ఉంటాయని ఫ్యాన్స్ నమ్మకం. బుచ్చిబాబు, రత్నవేలు ఇద్దరి కాంబినేషన్ పిక్స్ ఆ అంచనాలను మరింత పెంచాయి. మొత్తానికి, 'పెద్ది' టీమ్ శ్రీలంకలో ఫుల్ స్వింగ్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. విలేజ్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ







# బాహుబలి రిలీజ్‌పై రాజమౌళి ఇంటర్వ్యూ విడుదల

ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన బాహుబలి సినిమా మళ్లీ రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. 'బాహుబలి: ది ఎపిక్' అనే పేరుతో రెండు భాగాలను ఒకే పార్టుగా అక్టోబర్ 31న రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ సందర్భంగా రాజమౌళి, ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో పాల్గొని, షూటింగ్ జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. ఇందులో ఫస్ట్ పార్ట్‌తో పాటు సెకండ్ పార్ట్‌కి సంబంధించిన విషయాలను పంచుకున్నారు. తాజాగా ఈ ఇంటర్వ్యూకి సంబంధించిన ఫుల్ వీడియోను చిత్రయూనిట్ విడుదల చేసింది.

# ఆంధ్రా కింగ్ తాలూకా.. అనుకున్న సమయానికి విడుదల

ప్రస్తుతం ఏ సినిమా కూడా ముందు అనుకున్న విధంగా విడుదలకు నోచుకోవడం లేదు. డిసెంబర్ లో రావాల్సిన అడివి శేష్ 'డెకాయిట్'మూవీ ఏకంగా మూడు నెలలకు వాయిదా పడింది. అయితే చిత్రంగా కొన్ని సినిమాలు ఒకటి రెండు రోజుల ముందో, వారం ముందో వచ్చేస్తున్నాయి కూడా. అలా ఆ మధ్య 'లిటిల్ హార్ట్స్' మూవీ ఓ వారం ముందే వచ్చేసింది. మంచి విజయాన్ని అందుకుంది. అలానే ఇప్పుడు రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' కూడా కాస్తంత ముందుగానే వస్తుందని తెలుస్తోంది. ఈ సినిమా మామూలుగా అయితే నవంబర్ 28న విడుదల కావాల్సి ఉంది. సహజంగా విడుదల తేదీకి ఒక రోజు ముందు యు.ఎస్.ఎ.లో ప్రీమియర్స్ వేస్తుంటారు. కానీ 'ఆంధ్రా కింగ్ తాలూకా' మూవీకి అమెరికాలో ప్రీమియర్స్ నవంబర్ 26నే వేసేస్తున్నారు. సో... ఈ సినిమా నవంబర్ 27నే జనం ముందుకు వస్తోందని టాలీవుడ్ ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయాన్ని నిర్మాతలు ఇంతవరకూ అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రాన్ని మహేశ్ బాబు దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. భాగ్యశ్రీ బోర్సే ఇందులో హీరోయిన్ గా నటించింది. ఆంధ్ర కింగ్ గా ఉపేంద్ర నటించారు. ఈ సినిమా నుండి ఇప్పటికే రెండు సింగిల్స్ రాగా మూడోది అక్టోబర్ 31న రిలీజ్ కాబోతోంది. ఇదిలా ఉంటే... రవితేజ తాజా చిత్రం 'మాస్ జాతర' అక్టోబర్ 31న విడుదల కావాల్సింది. కానీ 'బాహుబలి - ది ఎపిక్' కోసం ఈ సినిమాను ఒక రోజు వెనక్కి తీసుకెళ్ళారు. నవంబర్ 1 నుండి అన్ని థియేటర్లలో నాలుగు ఆటల చొప్పున ప్రదర్శించబోతున్నారు. అక్టోబర్ 31న మాత్రం సాయంత్రం ప్రీమియర్ షోస్ వేస్తారని చెబుతున్నారు.




# సినిమాల్లోకి స్టార్ వారసురాలు

ఎంట్రీ ఇస్తున్న మహేశ్ బాబు మేనకోడలు జాన్వీసినిమాల్లోకి మరో స్టార్ వారసురాలు ఎంట్రీకి రంగం సిద్ధమైంది. సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి తొలిసారి హీరోయిన్ రంగ ప్రవేశం చేస్తుంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు సోదరి , నిర్మాత మంజుల కూతురు జాన్వీ స్వరూప్ కథానాయికగా తెరపైకి రానున్నట్లు వార్తలు వైరల్ అవుతూ సినీ వర్గాల్లో పెద్ద చర్చగా మారింది. 2010లో సందీప్ కిషన్ హీరోగా మంజుల దర్వకత్వంలో వచ్చిన మనసుకు నచ్చింది సినిమాతో 10 ఏండ్ల వయసులోనే బాలనటిగా మంచి గుర్తింపు సంపాదించుకున్న జాన్వీ ఆపై తన కెరీర్‌పై దృష్టి పెట్టి ఉన్నత చదువులు పూర్తి చేసి డ్యాన్స్ ఇత్యాది అన్ని రంగాల్లో తర్ఫీదు తీసుకుని మల్టీ టాలెంటెడ్ అని అనిపించుకుంది. అయితే.. సినిమాలలో నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లుగా తాజాగా చేసిన గ్లామర్ ఫొటో షూట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది.

జాన్వీ గతంలో మనకు కనిపించిన దానికి విరుద్దంగా పూర్తిగా ఔట్ అండ్ ఔట్ స్టైల్, లుక్ మార్చి సరికొత్తగా ట్రెండింగ్ వేర్‌లో వివిధ డ్రెస్సింగ్లతో దర్శణమిచ్చి కృష్ణ, మహేశ్ బాబు అభిమానులను, నెటిజన్లను ఒకింత ఆశ్యర్యానికి గురి చేసింది. మరోవైపు కృష్ణ కుమారుడు దివంగత రమేశ్ బాబు వారసులు జమకృష్ణ, సైతం హీరో హీరోయిన్లుగా వేర్వేరు చిత్రాలతో ఎంట్రీ ఇస్తున్న సమాచారం తెలిసిందే. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు జాన్వీ కూడా సిద్ధమవుతుండడంతో కృష్ణ, మహేశ్ అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.




# మాస్ జాతరకు తిరుగులేదు

## నటుడు రాజేంద్రప్రాసత్ వ్యాఖ్యలు వైరల్

రవితేజ నటించిన మాస్ జాతర సినిమాలో నటుడు రాజేంద్ర ప్రసాద్ కీలక పాత్ర పోషించారు. అయితే ఆ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కార్యక్రమంలో సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ తాజా వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. రవితేజ హీరోగా నటిస్తున్న 'మాస్ జాతర' సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవలి కాలంలో అన్ని మసాలాలు సరిగ్గా కలిసిన మాస్ సినిమా రాలేదు. ఆ లోటును తీర్చేది ఈ మాస్ జాతర అని విశ్వాసంగా తెలిపారు. అంతేకాకుండా, ప్రేక్షకులు థియేటర్‌లో ఈ సినిమాను చూస్తే ఖచ్చితంగా ఆనందంతో తేలిపోతారని అన్నారు. తన మాటలతో అందరినీ ఆశ్చర్యపరుస్తూ, ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకోకపోతే నేను సినిమాల నుంచి తప్పుకుంటాను అని రాజేంద్ర ప్రసాద్ ఘాటుగా వ్యాఖ్యానించారు. తన కెరీర్‌లో ఎందరో తారలతో కలిసి పనిచేసినప్పటికీ, రవితేజతో ఇదే తన మొదటి కాంబినేషన్ అని చెప్పారు. రవితేజతో కలిసి పనిచేయడం ప్రత్యేక అనుభూతిగా ఉంది. మాస్ జాతర అనే అద్భుతమైన సినిమాను చేయడానికి ఇంత సమయం పట్టింది. దర్శకుడు భాను అద్భుతంగా తెరకెక్కించారు. నా పాత్ర గురించి ఇప్పుడే చెబితే థ్రిల్ పోతుంది , థియేటర్‌లో చూసి ఆనందించండని అన్నారు.

# మెగా 158లో

## నేను భాగం కావడం లేదు



మెగాస్టార్ చిరంజీవి బాబీ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. వాల్తేర్ వీరయ్య లాంటి సూపర్ హిట్ తర్వాత ఈ జోడి మళ్లీ కలిసి పనిచేయబోతుంది. మెగా 158 అంటూ రాబోతున్న ఈ ప్రాజెక్ట్ త్వరలోనే సెట్స్ మీదకి వెళ్లనుంది. అయితే ఈ ప్రాజెక్ట్‌లో హీరోయిన్‌గా మాళవిక మోహనన్ నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. తాజాగా ఈ వార్తలపై నటి స్పందిస్తూ.. అవన్నీ రూమర్స్ అంటూ తెలిపింది. ఈ మేరకు ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. నేను 'మెగా 158' చిత్రంలో నటిస్తున్నానని ఆన్‌లైన్‌లో అనేక వార్తలు వస్తున్నాయి. అయితే నా కెరీర్‌లో ఏదో ఒక రోజు ఐకానిక్ చిరంజీవి సార్‌తో స్క్రీన్ పంచుకోవాలని నేను ఎంతగానో కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుతం నేను ఈ ప్రాజెక్ట్‌లో భాగం కావడం లేదు. ఆ వార్తలు అవాస్తవం అంటూ మళావిక రాసుకోచ్చింది. దీంతో చిరంజీవి సరసన మాళవిక నటించబోతున్నారనే ఊహాగానాలకు తెరపడింది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,